VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 160 విశాఖపట్నం, 05 ఏప్రియల్ 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ రాజీనామా



మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి ఆదిలక్ష్మి రాజీ నామా

నర్సీ పట్నం మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి గుడబండి ఆదిలక్ష్మి రాజీనామా చేశారు. నిన్న వైస్ చైర్మన్ రాజీనామా చేయగా..నేడు చైర్మన్ రాజీనామా చేశారు..

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

## 72 రైల్వే స్టేషన్లలో ప్రత్యేక అభివృద్ధి : అశ్వినీ వైష్ణవ్



**ఢిల్లీ:** ఏపీలో అమృత్ భారత్ పథకం కింద 72 స్టేషన్లలో అభివృద్ధి పనులు జరిగాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఏపీలో వివిధ రైల్వే ప్రాజెక్టులపై ఎంపీ జీవీఎల్ నరసింహారావు పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానం ఇచ్చారు.

2022 ఏప్రిల్ నెల వరకు రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి సంబంధించి 16 కొత్త లైన్లు, 15 డబ్లింగ్ లైన్లు మొత్తం 31 ప్రాజెక్టులు కేటాయించామన్నారు. వాటి దూరం 5,581 కిలోమీటర్లు కాగా, 70,594 కోట్లుతో చేపట్టామన్నారు. ఈ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, మార్చి 2022 వరకు 636 కిలోమీటర్ల దూరాన్ని 19,414 కోట్లతో నిర్మించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే 2014-19 మధ్య 219 శాతానికి పైగా రైల్వే బడ్జెట్‌లో

(మిగతా 2లో)

## ఏపీలో 2023-24 సంక్షేమ క్యాలెండర్ విడుదల



ఏపీలో జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ 2023-24ను సీఎం వైఎస్ జగన్ ఇవాళ ఆవిష్కరించారు. వచ్చే ఏడాది కాలంలో అంటే ఎన్నికల ఏడాదిలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసే పథకాల జాబితాను తేదీలతో సహా విడుదల చేశారు. ఇందులో పలు పథకాల వివరాలు ఉన్నాయి. నాలుగేళ్లుగా అమలు చేస్తున్న ఈ పథకాలు ఈ ఏడాది కూడా విజయవంతంగా అమలుచేస్తే ఐదేళ్ల పాటు పథకాలు పక్కాగా అమలు చేసినట్లవుతుంది.

ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకూ అంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, ఇంకా చెప్పాలంటే ఎన్నికల ఏడాదిలో వైసీపీ సర్కార్ అమలు చేయబోయే సంక్షేమ పథకాలను క్యాలెండర్ రూపంలో సీఎం జగన్ విడుదల చేశారు. దీని ప్రకారం పథకాల వివరాలు ఇలా ఉన్నాయి.

మే 2023 - వైఎస్సార్ రైతు భరోసా - పీఎం కిసాన్ (మొదటి విడత), వైఎస్సార్ ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన (మొదటి విడత), వైఎస్సార్ కళ్యాణమస్తు-షాదీ తోఫా (మొదటి త్రైమాసికం), వైఎస్సార్ మత్స్యకార భరోసా జూన్ 2023 - జగనన్న విద్యా కానుక, జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ లా నేస్తం (మొదటి విడత), మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ది

జులై 2023 - జగనన్న విదేశీ విద్యా దీవెన (మొదటి విడత), వైఎస్సార్ నేతన్న నేస్తం, ఎంఎస్ఎంఈ ప్రోత్సాహకాలు, జగనన్న తోడు (మొదటి విడత), వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ), వైఎస్సార్ కళ్యాణమస్తు-షాదీతోఫా (రెండో త్రైమాసికం)

ఆగష్టు 2023 - జగనన్న విద్యా దీవెన (రెండో విడత), వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ వాహనమిత్ర

సెప్టెంబర్ 2023 - వైఎస్సార్ చేయూత

అక్టోబర్ 2023 - వైఎస్సార్ రైతుభరోసా - పీఎం కిసాన్ (రెండవ విడత), జగనన్న వసతి దీవెన (మొదటి విడత)

నవంబర్ 2023 - వైఎస్సార్ సున్నావడ్డీ - పంట రుణాలు, వైఎస్సార్ కళ్యాణమస్తు-షాదీతోఫా (మూడవ త్రైమాసికం), జగనన్న విద్యాదీవెన (మూడవ విడత)

డిసెంబర్ 2023 - జగనన్న విదేశీ విద్యాదీవెన (రెండవ విడత), జగనన్న చేదోడు, మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ది

జనవరి 2024 - వైఎస్సార్ రైతుభరోసా - పీఎం కిసాన్ (మూడవ విడత), వైఎస్సార్ ఆసరా, జగనన్న తోడు (రెండవ విడత), వైఎస్సార్ లా నేస్తం (రెండవ విడత), పెన్షన్ల పెంపు (నెలకు రూ. 3000)

ఫిబ్రవరి 2024 - జగనన్న విద్యా దీవెన (నాల్గవ విడత), వైఎస్సార్ కళ్యాణమస్తు-షాదీతోఫా (నాల్గవ త్రైమాసికం), వైఎస్సార్ ఈబీసీ నేస్తం.

మార్చి 2024 - జగనన్న వసతి దీవెన (రెండవ విడత), ఎంఎస్ఎంఈ ప్రోత్సాహకాలు.

## జీవో నెంబర్ 45పై మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నిరాకరణ




**అమరావతి:** అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించేందుకు ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల కలెక్టర్లకు భూమిని బదిలీ చేసేందుకు సీఆర్డీఏ కమిషనర్ కు అనుమతులు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 45ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై మంగళవారం సీజే జస్టిస్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ మంతోజు గంగారావులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది.

ఈ క్రమంలోనే మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి ధర్మాసనం నిరాకరించింది. ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా.. రాజధాని అందరిదీ అని, అందులో అందరూ ఉండాలని వ్యాఖ్యానించారు. అదే సమయంలో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించారు. కౌంటర్‌ను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నా ప్రధాన న్యాయమూర్తి.. తదుపరిఇ విచారణను ఈనెల 19వ తేదీకి వాయిదా వేశారు.

కాగా, సీఆర్‌డీఏ చట్ట నిబంధనల ప్రకారం రాజధాని ప్రాంతంలో పేదలకు నివాసాలు కల్పించేందుకు 1,134 ఎకరాల భూమిని ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లకు బదిలీ చేసేందుకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతినిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 31న జారీ చేసిన జీవో 45ను సవాల్ చేస్తూ అమరావతి రైతులు హైకోర్టును ఆశ్రయించారు.

## విశాఖ రైల్వే డివిజన్ అద్భుత ప్రగతి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతీయ రైల్వేలో వాల్తేరు డివిజన్ అభివృద్ధిలో దూసుకుపోతుందని డిఆర్ఎం అనూప్ కుమార్ సత్పతి తెలిపారు. కొత్త రైళ్లు, ట్రాక్ డబ్లింగ్ , రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతుందన్నారు. ఒకపక్క ప్రయాణికులు, మరోపక్క సరుకు రవాణాలో వాల్తేర్ డివిజన్ రికార్డ్ సాధించిందని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో

సరుకు రవాణాలో అత్యధికంగా 8389 కోట్ల రూపాయల లాభం ఆర్జించిన ఘనత వాల్తేర్ డివిజన్ కు దక్కిందన్నారు. ట్రాక్ డబ్లింగ్ లో కొత్తవలస - కిరం డో ల్ ,కొత్త వలస - రాయగడ 75.2 కిలోమీటర్ల పురోగతి సాధించామన్నారు. వాల్తేర్ డివిజన్ లో 19 జతల రైళ్లకు ఎల్ హెచ బి కోచ్ లతో నడుస్తున్నాయనీ తెలిపారు. ప్రయాణికుల సౌకర్యాల కోసం

వాల్తేర్ డివిజన్ లో ప్రధాన రైల్వే స్టేషన్స్ అత్యధిక సదుపాయాలు కల్పించామన్నరు. పీఎం గతి శక్తి లో భాగంగా విశాఖ రైల్వే స్టేషన్ 436 కోట్ల రూపాయల రీ డెవెలప్ మెంట్ కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారని తెలిపారు. వాల్తేర్ డివిజన్ అభివృద్ధి చెందడంలో ఉద్యోగులు చిన్న స్థాయి నుంచి అధికారుల వరకు ప్రతి ఒక్కరి కృషి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఆశా కార్యకర్తల విధివిధానాలపై సమీక్ష

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మంగళవారం ఆశా డే సందర్భంగా స్వర్ణ భారతి పట్టణ ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు సందర్శించి ఆశా కార్యకర్తలకు సమీక్ష చేశారు. ఈ సమీక్షలో కిల్కారి మొబైల్ సేవలు గురించి ప్రస్తావిస్తూ మరియు డా.అనిత ద్వారా ప్రతీ గర్భానికి సంబంధించి సమాచారం పంపబడుతుందని ప్రతీ గర్భవతి కిల్కారి యాప్ సేవలు పొందవలెనని తెలియచేశారు. ప్రతీ ఆరోగ్య కార్యకర్త తమ పరిదిలో నమోదు చేసుకున్న ప్రతీ గర్భవతి విధిగా కిల్కారి సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలియచేసారు. 4 వ నెల నుండి కాన్పు అయిన వారానికి ఒకసారి వాయిస్ మెసేజ్ వస్తుందని (01244588000) తెలియచేశారు. ఏదైనా కారణం చేత వాయిస్ మెసేజ్ వినలేకపోతే 14423 కి కాల్ చేసి వాట్సాప్ ద్వారా వినడానికి అవకాశం ఉందని తెలియచేసారు. ఈ సేవలు పూర్తిగా ఉచితం అని తెలియచేసారు. ఈ వాయిస్ మెసేజ్ లు ద్వారా ముఖ్యంగా 4 అంశాలు (మాతృ ఆరోగ్య సేవలు, శిశు ఆరోగ్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు,

(మిగతా 2లో)

## శ్రీ శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్ దంపతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 14 గ్రామాల ఆరాధ్యా దైవం శ్రీ శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి చల్లని చూపులు నగర ప్రజలపై ఉండాలని వేడుకున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం నగర మేయర్ దంపతులు శ్రీ శ్రీ కనకమాంబ పాలమాంబ వార్షిక మహోత్సవం సందర్భంగా పెదవాల్తేరు లోని కరకచెట్టి పోలమాంబ అమ్మవారు దేవాలయాన్ని సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సురేష్ బాబా, చైర్మన్ పి శంకర్ రెడ్డి ఆలయ పూజారులు మేయర్ దంపతులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం తీర్థప్రసాదాల తోపాటు అమ్మవారి చిత్రపట జ్ఞాపకను మేయర్ దంపతులకు అందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ భక్తుల కోర్సులు తీర్చే కల్పవల్లి పెదవాల్తేర్ కరక చెట్టు పోలమాంబ అమ్మవారిని ఆమె చూపులు నగర ప్రజలపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి వార్షిక మహోత్సవం మహోత్సవ సందర్భంగా దేవాదాయ శాఖ అన్ని ఏర్పాట్లు ఘనంగా చేసిందని భక్తుల కు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధర్మకర్త మండలి సభ్యులు అన్ని విభాగాల అధికారులను సమన్వం చేసుకొని పనిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పోలీస్ శాఖ జీవీఎంసీ సంయుక్తంగా ట్రాఫిక్ నియంత్రణలో నూ, పారిశుద్ధ్యం , తాగునీటి సమస్య రాకుండా చూసిందన్నారు.

ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మంగరాజు, నైటమ్మ , కృష్ణమోహన్, నాగమణి, భారతి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవిందా తదితరులు పాల్గొన్నారు.

## సేవల రంగంలో 60శాతం వృద్ధి: పియూష్



గత రెండేళ్లలో భారత సేవల రంగం మంచి పనితీరును నమోదు చేసింది. కరోనా సమయంలో అన్నీ స్తంభించినప్పటికీ సర్వీస్ సెక్టార్ లోని కంపెనీలు మాత్రం మంచి వృద్ధిని నమోదు చేశాయి.

భారత సేవల రంగం పనితీరుపై కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడారు. సర్వీస్ సెక్టార్ ఏకంగా 60 శాతానికి పైగా వృద్ధి చెందిందని ఆయన వెల్లడించారు. 2021లో ఈ రంగం 206 బిలియన్ డాలర్ల వాణిజ్యం నమోదైంది. 2022లో ఇది 320 బిలియన్ డాలర్లకు పైగా పెరిగాయని పేర్కొన్నారు. వాణిజ్య పరంగా గరిష్ఠ వృద్ధిని నమోదు చేసింది.

2020-21లో భారత్ నుంచి సేవల మొత్తం ఎగుమతులు 206 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 2021-22లో 250 బిలియన్ డాలర్లను చేరుకోగా.. 2022-23లో ఇది 325 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేయబడింది. అయితే 2022-23 వాస్తవ గణాంకాలు ఇంకా వెల్లడికాలేదు. ఇదిలా ఉండగా.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సేవల రంగం వాణిజ్యంలో 400 బిలియన్ డాలర్లకు పైగా వృద్ధి చెందుతుందని ట్రేడింగ్ పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. సర్వీసెస్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ అభయ్ సిన్హా సేవా రంగం ఎగుమతులు 400 బిలియన్ డాలర్ల

(మిగతా 2లో)

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం
శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మి,
హరితకి,
సీ భక్తారన్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
Mfgd. in India by :
Herbindo labs Pvt Ltd.
Uppal Hyderabad
Cell : 9440051158

# అర్జునుడి చూపు పక్షి కన్ను మీద ఉన్నట్లుగా తన చూపు విశాఖ సీటు మీద ఉంది : శ్రీ భరత్



విశాఖ ఎంపీగా ఈసారి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి కచ్చితంగా పార్లమెంట్ లో కూర్చోవాలని మాజీ ఎంపీ ఎంవీవీఎస్ మూర్తి మనవడు సినీ నటుడు నందమూరి బాలక్రిష్ణ చిన్నల్లుడు శ్రీ భరత్ పట్టుదలగా ఉన్నారు. ఇదే విషయం మీద ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. తాను టీడీపీ తరపున గెలుపు గుర్రాన్ని అని ఆయన అంటున్నారు. తనకు పార్టీ నూరు శాతం టికెట్ ఇస్తుందని కూడా విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఒక యూట్యూబ్ చానల్ కి ఆయన ఇంటర్వ్యూ ఇస్తూ విశాఖ ఎంపీ సీటు మీద కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేనతో పొత్తు ఉంటే కనుక విశాఖ సీటుని ఆ పార్టీకి త్యాగం చేయాల్సి ఉంటుంది కదా అని యాంకర్ వేసిన ప్రశ్నకు శ్రీభరత్ ధీటైన బదులు ఇచ్చారు. విశాఖలో తాను మొదటి నుంచి స్థిరపడిన వాడిని అని తాను ప్రాజల్తో మమేకం అవుతున్నానని ఓడినా నాలుగేళ్ళుగా పార్టీ కోసం కష్టపడుతున్నానని చెప్పారు.

ఇక విశాఖ పార్లమెంట్ పరిధిలో చూసుకుంటే 2019లో జగన్ వేవ్ లో సైతం విశాఖ సిటీలో నాలుగు ఎమ్మెల్యే సీట్లను తమ పార్టీ గెలుచుకుందని ఆయన గుర్తు చేశారు. గతంతో పోలిస్తే ఇపుడు పూర్తి అనుకూలత టీడీపీకి ఉందని అన్నారు. విశాఖలో ఉద్యోగావకాశాలను వైసీపీ ప్రభుత్వం దెబ్బ తీసిందని అలాగే విద్య వైద్యం విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా ఉందని పైగా అభివృద్ధి అన్నది ఎక్కడా లేదని ఆయన విమర్శించారు.

గతంలో విశాఖ లాంటి మెట్రోపాలిటిన్ సిటీలో క్లీన్ అండ్ గ్రీన్ తో పాటు శాంతి కూడా ఉండేదని ఇపుడు ఎటు చూసినా రాజకీయ అలజడి కనిపిస్తోందని ప్రజలు సైతం ప్రశాంతత కోరుకుంటున్నారని అన్నారు. హుదూద్ తుఫాన్ లాంటిది వస్తే కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలో తిరిగి నగరాన్ని నిలబెట్టిన ఘనత టీడీపీదని ఆయన అన్నారు.

ఈ విషయాలు అన్నీ ప్రజలకు బాగా గుర్తు ఉన్నాయని అందుకే వారు టీడీపీని కోరుకుంటున్నారని అన్నారు. ఇక జనసేన తో టీడీపీ పొత్తు ఉంటే విశాఖ ఎంపీ సీటునే వారు కోరుతారు అన్నది ఊహాజనితమైన ప్రశ్న అని అన్నారు. వారు వేరే చోట నుంచి పోటీ చేస్తారేమో కదా అని అన్నారు. అదే విధంగా చూస్తే విశాఖ ఎంపీ సీటులో తప్పకుండా గెలుస్తాను అని నమ్మకం ఉన్న తననే అధినాయకత్వం గుర్తించి ప్రోత్సహిస్తుందని ఆయన అంటున్నారు.

ఏపీలో నియంతృత్వ పోకడలతో పాలన సాగుతోందని ఈ పాలనను విపక్షాలు అన్నీ కలసి వ్యతిరేకిస్తున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే విపక్షాలు వైసీపీకి యాంటీగా కలసికట్టుగా నిలబడాలని నిర్ణయించాలని ఎన్నికల పొత్తులు అన్నవి చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలసి కూర్చుని మాట్లాడుకోవాలని ఆయన పేర్కొనారు. మొత్తానికి ఎవరు విశాఖ మీద కన్ను వేసినా సీటు కోరుకున్నా త్యాగం చేసేది లేదనే మాట మాత్రం బాలయ్య చిన్నల్లుడి నుంచి వస్తోంది. తాను తప్పకుండా పోటీ చేస్తాను ఎంపీని కావడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అర్జునుడి చూపు పక్షి కన్ను మీద ఉన్నట్లుగా తన చూపు విశాఖ సీటు మీద ఉందని కూడా ఆయన ఉదహరించారు.

**బుధవారం 05-04-2023**
**శోభకృత్ నామ సంవత్సరము**
**ఉత్తరాయణం వసంత రుతువు**
**చైత్ర మాసం**

**పంచాంగం**

**తిథి : శు. చతుర్దశి తె. 08.48**
**నక్షత్రం : ఉత్తర ఉ. 11.12**
**వర్జ్యం : రా. 08.04 ల 09.45**




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## రోడ్లు వేయరు కానీ.. ఓట్లు కావాలా?: వైసీపీ ఎమ్మెల్యేను నిలదీసిన ప్రజలు!

ఆంధ్రప్రదేశ్లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరోమారు విజయ ఢంకా మోగించాలని వైఎస్సార్సీపీ ఉవ్విళ్లూరుతోంది. లెక్కకు మిక్కిలిగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమను విజయ తీరాలకు చేరుస్తాయని ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి నుంచి చోటా నేతల వరకు గట్టిగా నమ్ముతున్నారు. 175కి 175 అసెంబ్లీ సీట్లు సాధించాలని వైఎస్ జగన్.. తన పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు పార్టీ నేతలు కార్యకర్తలకు ఉద్భోదిస్తున్నారు. ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాల ఇన్చార్జులు ఇంటి ఇంటికీ తిరుగుతున్నారు.

ఆయా నియోజకవర్గాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన మేలును ఎమ్మెల్యేలు వివరిస్తున్నారు. పనిలో పనిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాసిన లేఖను కూడా ప్రజల చేతుల్లో పెడుతున్నారు. అయితే ఇంత చేస్తున్నా ప్రజల నుంచి కొంతమందికి నిరసనలు తప్పడం లేదు. అభివృద్ధి లేదని తమకు పథకాలు అందడం లేదని ప్రజలు పలుచోట్ల ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. తమకు వివిధ సంక్షేమ పథకాలు అందడం లేదని లబ్ధిదారుల జాబితాలో తమ పేరు లేదని.. ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయని.. గెలిచిన నాలుగేళ్ల తర్వాత తాము గుర్తొచ్చామా అని ప్రజలు నిలదీస్తున్నట్టు వార్తలు వచ్చాయి.

ఎక్కడికక్కడ ప్రజలు వివిధ సమస్యలపై నిలదీస్తుండటంతో ఎమ్మెల్యేలు ఉక్కిరిబిక్కిరవుతున్నారని మీడియాలో కథనాలు వస్తున్నాయి. ప్రజలకు సమాధానం చెప్పలేక.. సమస్యలను పరిష్కరించలేక చేతులెత్తేస్తున్నారని అంటున్నారు.

కాగా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఇప్పటివరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించలేదు. మంత్రి జోగి రమేష్ కు ఆయనకు ఇటీవల వరకు విభేదాలు సాగాయి. సీఎం జగన్ సమక్షంలో పంచాయతీతో ఈ గొడవ సద్దుమణిగింది. జోగి రమేష్ మైలవరం నియోజకవర్గంలో ఇక నుంచి జోక్యం చేసుకోరని సీఎం జగన్ తేల్చిచెప్పడంతో వసంత కృష్ణప్రసాద్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తాజాగా మొదలుపెట్టారు.

(మొదటి పేజీ తరువాయిలు)

### 72 రైల్వే స్టేషన్లలో ప్రత్యేక అభివృద్ధి : అశ్వినీ వైష్ణవ్

కేటాయింపులు పెంచడం జరిగిందని జీవీఎల్ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు

**అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద 72 స్టేషన్ల అభివృద్ధి**

అమృత్ భారత్ స్టేషన్ స్కీం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి దేశవ్యాప్తంగా 1275 రైల్వే స్టేషన్లను, వాటిలో 72 స్టేషన్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించగా అందులో 53 స్టేషన్లలో ఇప్పటికే అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

### ఆశా కార్యకర్తల విధివిధానాలపై సమీక్ష

కుటుంబ నియంత్రణ సేవలు) గురించి సంకేతాలు, సూచనలు డా.అనిత ప్రీ రికార్డెడ్ వాయిస్ మెసేజ్ రూపంలో వస్తుందని తెలిపారు. ఆశా కార్యకర్తలు అందరు కూడా తమ తమ ప్రదేశాలలో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలలో ఎనిమియా ఉంటే గుర్తించి వారికి ఐరన్ ఫోలిక్ మాత్రలు మరియు టి.టి ఇంజక్షన్ అందచేయాలని హై రిస్క్ ప్రేగ్నన్సి గుర్తించి వారిని డాక్టర్ వద్దకు తీసుకుని వెళ్ళాలని NCDCD సర్వేకు సహకరించాలని మరియు ANM డిశ్చార్జ్ ఫీడ్బ్యాక్ కోసం పలు సూచనలు చేశారు. మరియు NLEP సర్వే, వ్యాదినిరోదక టీకాల కార్యక్రమం మరియు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమములకు సహకరించాలని తెలియచేశారు.

ఈ ఆశా డే సందర్భంగా ప్రోగ్రాం అధికారులందరిని తమ తమ ఆశా కార్యకర్తలందరికి కిల్కారి యాప్ గురించి మరియు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి తెలియచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు ఆదేశించారు.

ఈ కార్యక్రమం నందు శ్రీ బి.నాగభూషణం, MPHEO పాల్గొన్నారు.

### సేవల రంగంలో 60శాతం వృద్ధి: పియూష్

మార్కును దాటవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ మార్కును చేరుకునేందుకు వాణిజ్య అడ్డంకులను తగ్గించడం, FDI నిబంధనలను సడలించడం, నియంత్రణ సడలింపు వంటి అంశాల్లో కొనసాగుతున్న మార్పులు భవిష్యత్తులో ఆరోగ్యకరమైన వృద్ధి రేటు నమోదుకు సిద్ధంగా ఉంది.

# చిన్న జిల్లాల ఏర్పాటుతో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తోంది

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా చిన్న జిల్లాల ఏర్పాటుతో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తోందని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శు క్లా అన్నారు. కాకినాడ జిల్లా ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ వివేకానందహాల్లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. తొలుత కలెక్టర్ డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియలను వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్వో కె.శ్రీధర్రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్వీవీ సత్యనారాయణ, అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్ తదితరులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు బృంద స్ఫూర్తితో పనిచేయడం వల్ల మంచి ఫలితాలు సాధించగలిగామని పేర్కొన్నారు. ఇందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గతేడాది కాలంలో జిల్లా సాధించిన పురోగతి స్ఫూర్తితో బాగా పనిచేసి మరింత పురోగతి సాధించేందుకు కృషిచేయనున్నట్లు వెల్లడించారు. వివిధ అంశాలను తమ దృష్టికి తీసుకొచ్చి ప్రజా సేవల విస్తృతికి కృషిచేసినందుకు మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. అదే విధంగా ఏడాది కాలంలో జిల్లాలో వివిధ శాఖలు సాధించిన ప్రగతిని కలెక్టర్ వివరించారు.

జిల్లాస్థాయి స్పందన కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రతి నెలా మొదటి సోమవారం మండల/నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని.. అర్జీలను 99 శాతం మేర నిర్దేశ గడువులోగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కీలక ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న కాకినాడలో విమానాశ్రయం ఏర్పాటుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. కాకినాడ పార్లమెంటు సభ్యులు ఇప్పటికే ఈ విషయమై కృషిచేస్తున్నారన్నారు. రబీ 2021, ఖరీఫ్ 2022 సీజన్లలో రైతుల నుండి రూ. 1,100 కోట్ల విలువైన 5 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం సేకరణపై రైతులు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. రైజ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఆంగ్లభాషా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నామని తుని, కాకినాడ అర్బన్, కాకినాడ రూరల్, పిఠాపురం నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు 5,310 మంది విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన నియోజకవర్గాల్లోనూ ఈ కార్యక్రమాన్ని అమలుచేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు గత సంవత్సరం నిర్వహించిన కంబైన్డ్ రిక్రూట్ మెంట్ ద్వారా ఉమ్మడి జిల్లా పరిధిలో మొత్తం 717 సిబ్బంది పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. తొండంగి మండలంలో రెండువేల ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటవుతున్న బల్క్ డ్రగ్ పార్క్ జిల్లా పారిశ్రామిక ప్రగతిలో మైలురాయిగా నిలవనుందన్నారు. దేశంలో న్యూఢిల్లీ, కోల్కతాలో మాత్రమే ఉన్న ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (ఐఐఎఫ్టీ) క్యాంపస్ కాకినాడలోనూ ప్రారంభించడం జరిగిందని.. త్వరలో కోనపాపపేట వద్ద 25 ఎకరాల విస్తీర్ణంలో అన్ని వసతులతో శాశ్వత ప్రాంగణం నిర్మాణానికి శంకుస్థాపన జరగనుందని తెలిపారు. వ్యాపారాలు దిశగా నడిపించి, ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలో నాలుగు చేయూత మహిళా మార్టులతో పాటు సామర్లకోట టీటీడీసీ ప్రాంగణంలో జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో వస్త్ర బ్రాండ్తో రెడీమేడ్ వస్త్ర తయారీ యూనిట్ పనిచేస్తోందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలోనూ, మత్తు పదార్థాలకు అడ్డుకట్ట వేయడంలోనూ పోలీసు శాఖ బాగా పనిచేసిందని కలెక్టర్ వివరించారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం క్రింద కాకినాడ జిల్లాలో ఇప్పటికే 14,587 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసినట్లు తెలిపారు. వందేళ్ల తర్వాత చేపట్టిన సమగ్ర భూ సర్వేలో భాగంగా 149 గ్రామాల్లో సర్వే ప్రక్రియను పూర్తిచేసినట్లు కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు. కార్యక్రమంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు బీవీ రమణ, జె.సీతారామారావు, డీఎస్పీ అంబికా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యనమల వ్యాఖ్యలను తిప్పికొట్టిన బుగ్గన

ఖజానా ఖాళీ!, రూ.100కోట్ల నిధి మాత్రమే మిగిలింది. ఎక్కడెక్కడ అప్పులొస్తాయో అన్నీ తెచ్చేశాం. ఒక్క రూపాయి కూడా ఇక అప్పు పుట్టదు. వైసీపీ ప్రభుత్వం మొదటి 6 నెలల్లోనే అప్పుదొరకక ఆదాయం లేక ఇంటికి వెళుతుంది" అంటూ గతంలో ఆర్థిక శాఖ మంత్రిగా చేసిన యనమలగారు వేర్వేరు సందర్భాలలో చేసిన వ్యాఖ్యలివి! ఇప్పుడేమో రాష్ట్రం అప్పు రూ. 12.5 లక్షల కోట్లు దాటనుందని జోస్యం చెబుతున్నారు. అలాగే చంద్రబాబు కూడా రాష్ట్రం అప్పు రూ. 10.31 లక్షల కోట్లు చేరిందని ఆయనే నిర్ధారించి సభల్లో ఇష్టమొచ్చినట్లు ప్రకటిస్తున్నారు. కొద్ది నెలల క్రితం వరకూ ఆంధ్రప్రదేశ్ మరో శ్రీలంకగా, నైజీరియాగా, జింబాబ్వేగా మారబోతోందని ప్రతిపక్ష నేతలు ఇలాగే గగ్గోలు పెట్టారు. టీడీపీ నాయకులలో రాష్ట్ర ఆర్థిక స్థితిపై సరైన అవగాహన లేక నోటికి వచ్చినట్లు పచ్చి అబద్దాలు చెప్పడమే పనిగా పెట్టుకున్నారు. ఈ దుష్ప్రచారాలతో రాష్ట్ర ప్రజలలో ఒక రకమైన గందగోళాన్ని సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని విఫల యత్నంచేస్తున్నారు.

వాస్తవానికి , మే నెల, 2019 లో టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పు రూ.2,71,797 కోట్లు. మార్చి 31 , 2023 నాటికీ రాష్ట్రం అప్పు రూ. 4,36,522 కోట్లు. ఈ లెక్కల ప్రకారం, ఈ నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులు అక్షరాలా రూ.1,64,725 కోట్లు మాత్రమే. అప్పు పెరుగుదలని పోల్చి చూస్తే, గత ప్రభుత్వ హయాం లో 2014 -19 లో కేంద్ర ప్రభుత్వ అప్పు Compound Annual Growth Rate (CAGR) 9.89% పెరిగినప్పుడు, మన రాష్ట్ర అప్పు CAGR 19.02 % పెరిగింది. అంటే, టీడీపీ హయాంలో కేంద్రం కన్నా రాష్ట్రం రెండింతల అప్పులు చేసిందన్నడానికి అధికారిక గణాంకాలే నిదర్శనం. అదే వైసీపీ ప్రభుత్వ హయాంలో (జూన్ 2019 నుంచి మార్చి 2023) కేంద్ర ప్రభుత్వ అప్పు CAGR 14.37% పెరిగినప్పటికీ రాష్ట్ర అప్పు మాత్రం CAGR 13.55 శాతమే పెరిగింది. అంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అప్పు నెమ్మదిగా పెరిగింది (SLOWER PACE) తప్ప మీరు చెప్పినట్టు కాదు. మీరు చేసినంత అప్పు అసలే లేదు. పైగా మా ప్రభుత్వం ఆ మాత్రం చేసింది కూడా కరోనా లాంటి మహమ్మారిని ఎదుర్కొంటూ సంక్షేమ పథకాలు ఏపీ ఆపకుండా ఉండడానికే..ప్రజలను కాపాడుకోవడానికే.

తలసరి అప్పు రూ. 5.5 లక్షలని, అప్పులపై సంవత్సరానికి లక్ష కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తుందని సొంత లెక్కలు చెబుతూ యనమల గారు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇవి ముమ్మాటికి ప్రజలను తప్పు దోవ పట్టించే తప్పుడు లెక్కలు, పచ్చి అసత్యాలన్నది వాస్తవం. సెన్సస్-2011 ఆంధ్రప్రదేశ్ జనాభా 4.96 కోట్లు. ఈ జనాభా ప్రకారం తలసరి అప్పు రూ.88,008 మాత్రమే. అప్పులపై వడ్డీ చూస్తే 2022 - 23కి రూ. 25,754 కోట్లు మాత్రమే. ఒక మాజీ ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి కూడా కనీస బాధ్యత లేకుండా రూ.లక్ష కోట్లు వడ్డీ కడుతుందని చెప్పడమంటే ముమ్మాటికి ఇది రాజకీయ ప్రయోజనాలు మినహా నిజాలు లేవని ప్రజలు గమనిస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్తు ఏమైనా పర్వాలేదు, యువత భవిష్యత్తు నాశనమైనా మాకేం పోదు, పేదవారు కష్టాల ఊబిలో కూరుకుపోయినా మాకు సంబంధం లేదు, మాకు కేవలం వైసీపీ ప్రభుత్వాన్ని అసత్యాలతో, అనుకూల మీడియాతో భయాందోళనలోకి ప్రజలను నెట్టి ఎలాగైనా తిరిగి అధికారంలోకి రావాలని టీడీపీ పన్నిన దుష్ట పన్నాగం కాక మరేమిటి?

వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సు, ఓవర్ డ్రాఫ్ట్ (%హా.ణ%) ని అప్పులలో కలిపి యనమల గారు కుతంత్రాలను జొప్పించి అర్థరహితంగా మాట్లాడుతున్నారు. ఇది ముమ్మాటికీ ఒక పథకం ప్రకారం వైసీపీ ప్రభుత్వంపై బురద చల్లాలని చేస్తున్న కుయుక్తే. భారతీయ రిజర్వు బ్యాంకు రాష్ట్రాలకు రోజు వారీ నగదు నిర్వహణకు గాను, వేస్ అండ్ మీన్స్, ఓవర్ డ్రాఫ్ట్ వసతిని కల్పించింది. దీనిని వాడుకోవడమనేది ఏ ప్రభుత్వానికైనా సర్వసాధారణమైన విషయం. వేస్ అండ్ మీన్స్, ఓవర్ డ్రాఫ్ట్ అనేవి తాత్కాలిక అప్పు మాత్రమే. 'వేస్ అండ్ మీన్స్' మరియు 'ఓవర్ డ్రాఫ్ట్' కింద మన రాష్ట్ర అప్పు సున్నా.

టీడీపీ ప్రభుత్వం కూడా 2018%--%19 ఆర్థిక సంవత్సరంలో రూ 59,729 కోట్లు వేస్ అండ్ మీన్స్ గా పొందడం వాస్తవం కాదా? అందులో రూ. 139 కోట్లు తిరిగి చెల్లించకుండా వెళ్లి పోయిన మాట వాస్తవం కాదా? అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా 2020%--%21 సంవత్సరానికి గాను రూ 69,454 కోట్లు వేస్ అండ్ మీన్స్ను ఉపయోగించుకుంది. ఇదేదో ఇపుడే వైసీపీ ప్రభుత్వమే తొలిసారి చేస్తున్నట్లుగా వాస్తవాలను మరుగున పరచి అబద్ధాలను ఎందుకు ప్రచారం చేస్తున్నారో వారికే తెలియాలి. ఉదాహరణకు కోవిడ్ పరిస్థితుల్లో పేద వాడిని కష్టాల నుండి కాపాడుకోవడం కోసం నియమిత గడువులోపల ఒక సంక్షేమ పథకానికి నిధులు విడుదల చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు ఉండకపోవచ్చు. అప్పుడు ఆర్బీఐ వద్దకు వేస్ అండ్ మీన్స్కు వెళ్లడం పరిపాటి. రాష్ట్ర ప్రభుత్వానికి రాబడి అధికంగా వచ్చినప్పుడు అది మిగులు బ్యాలెన్స్గా కూడా మారొచ్చు. ఇది తెలిసి కూడా అదేదో పెద్ద విషయమైనట్లు టీడీపీ నేతలు చిత్రీకరించే ప్రయత్నం చూడడానికి విడ్డూరంగా ఉంది.

స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలలో 13వ స్థానంలో ఉందని, ప్రత్యక్ష ప్రయోజన బదిలీలో ఆంధ్రప్రదేశ్ 13వ స్థానంలో ఉందనే ప్రతిపక్షాల ప్రచారం కూడా నిజం కాదు. ఎక్కడ నుండి ఈ తప్పుడు సమాచారాన్ని కనిపెడతారో, కావాలనే ఈ కాకి లెక్కలు ఎలా సృష్టిస్తారో కూడా చెప్పాలని కోరుతున్నాను. నీతిఆయోగ్, భారత ప్రభుత్వం 2020-21 సంవత్సరంలో ప్రకటించిన ఎస్డీజీ ఇండెక్స్ ప్రకారం, ఈ ర్యాంకింగ్స్లో ఆంధ్రప్రదేశ్ 72 స్కోరుతో 4వ స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడేళ్లలో తన స్కోర్ను నిరంతరం మెరుగుపరుచుకుంటూ సత్తా చాటుతోంది. 2018-19లో ఉన్న ఆంధ్రప్రదేశ్ స్కోర్ 64 నుండి 2020-21నాటికి ఆ స్కోరు 72కి మెరుగుపడడం ఏపీ ప్రభుత్వ విధానాలకు ప్రతిబింబమన్న అసలు నిజం ప్రజలకు తెలియాలి. పైగా ప్రతిసారి ఈ స్కోరులో భారతదేశ సగటు స్కోరు కంటే ఆంధ్రప్రదేశ్ మెరుగ్గా ఉందని నీతిఆయోగ్ గణాంకాలే తేల్చాయి.

చంద్రబాబు నాయుడు 2022-23లో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం తెలంగాణతో పోల్చితే చాల వెనుకపడి ఉందంటున్నారు. మరి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2019లో తెలంగాణ తలసారి ఆదాయం రూ. 2,09,848/- ఉంటే మరీ ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం కేవలం రూ. 1,54,031/- ఎందుకు ఉంది. అప్పుడు ఇప్పుడు తక్కువ తలసరి ఆదాయానికి కారణం చంద్రబాబు నాయుడు పాతకకృత్యాలే. ఓటుకు నోటు కేసు , ఇబ్బడిముబ్బడిగా అప్పులు,వడ్డీలతో ఆర్థిక విధ్వంసం. ఇవే ఏపీ వెనకబాటుతనానికి కారణం. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు నాయుడు గారు అడ్డంగా దొరికి పోయి హైదరాబాద్ ని రాత్రి రాత్రికి తరలి వచ్చి విజయవాడలో చేరడం, టీడీపీ వాళ్ళు అవినీతి ఊబిలో కూరుకుపోయి చేసిన ఆర్థిక అనర్థాలేనని తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ బాగా తెలుసు. ప్రస్తుత ధరల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 2,19,518/- (2022-23 %రూజు%). భారతదేశం యొక్క తలసరి ఆదాయం రూ. 1,72,000/- (2022-23 %రూజు%). అంటే 2022-23లో రాష్ట్ర తలసరి ఆదాయం దేశ తలసరి ఆదాయం కంటే 27.6% ఎక్కువ. తలసరి ఆదాయం అంశంలో ఆంధ్రప్రదేశ్ 4వ స్థానంలో మెరుగ్గా ఉంది.

వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయికి లెక్క ఉంది. ప్రతి పైసా ప్రజలకు అవినీతి లేకుండా వారి ఖాతాలకు జమ అయింది. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నవరత్నాలలో భాగముగా 26 సంక్షేమ పథకాలకు ఎస్సి, ఎస్టి, బీసి, పేద ,మధ్యతరగతి ప్రజలకు నేరుగా సుమారు రూ 2,05,109 కోట్లు డీబీటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. దేశంలోనే కనీవినీ ఎరుగని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తుంటే ప్రతిపక్షాలు కడుపు మంటతో అర్థం లేని విమర్శలు చేయడం శోచనీయం. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీ సిఫారసు మేరకు, రాజకీయ నాయకుడికి దగ్గరగా ఉన్న అనుకూల వర్గాల వారినే లబ్ధిదారులుగా ఎంచుకున్నారు. వారి లక్ష్యం స్వార్థపూరితం.. కావడం వల్ల అర్హత ఉన్నా కూడా ఫలాలు అందని పేద ప్రజలెందరో నాటి ప్రభుత్వ హయాంలో. కానీ ఇప్పుడు రాజకీయాలకు అతీతంగా, కేవలం అర్హత ఉన్న ప్రతి లబ్ధి దారునికి కుల,మత, ప్రాంత,వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది. ఎవరి సిఫారసులు అక్కర లేదు.. కేవలం అర్హతే ప్రామాణికం.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, నిర్వహణ, అప్పులు, వడ్డీ, తలసరి ఆదాయం, ఎస్.డీ.జీ , డీ.బీ.టీ ఇలా అన్నింటిలో వాస్తవాలు వేరు. యనమలగారు , చంద్ర బాబు నాయుడు గారి దుష్ప్రచారంలో చెప్పే లెక్కలు వేరు. పత్రికా ప్రకటనల్లో రాసే ప్రతి అక్షరం ఓ అబద్ధం. అప్పులు, వడ్డీలు, తలసరి ఆదాయం, %ాణ+, ణదీు% లెక్కలపై సరైన అవగాహన లేకుండా ప్రభుత్వ ప్రతిష్టను అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా లెక్కలన్నీ పూర్తిగా కల్పితం. ప్రతిపక్ష నాయకులు, కొన్ని పత్రికలు స్వార్థంతో చేసిన కపట నాటకాలనడానికి.. పైన పేర్కొన్న వాస్తవ గణాంకాలే ఉదాహరణ.

# విశాఖ సమాచారమ్

బుధవారం 05-04-2023


## భారతీయ ధర్మమే చాలా గొప్పది

భారతీయులు ప్రపంచములోనే చాలా గొప్పవారు.

1)సూర్యుడి నుంచి వెలువడుతున్నది ఓంకారమని నాసా ఎందుకు పేర్కొన్నట్టు?

2) మన దేశీయ గోమూత్రం మీద అమెరికా 4 పేటెంట్లను పొంది క్యాన్సర్ ను నివారించే మందును కనిపెట్టేందుకు పరిశోధనలు చేస్తోంది. ఎందుకు!

3) న్యూజెర్సీ "సిటాన్ హాలు" యూనివర్సిటీలో భగవద్గీత తప్పనిసరిగా చదవాలన్న నియమం ఎందుకుంది?

4) ముస్లిం దేశమైన ఇండోనేసియా తన దేశ విమానయాన సంస్థకు "గరుడ ఇండోనేషియా ఎయిర్లైన్స్" అని, జాతీయ ఎంబ్లెమ్ కు "గరుడ పంచశిల" అని విష్ణు వాహనమైన గరుత్మంతుని పేర్లేందుకు పెట్టుకుంది?

5) ఇండోనేషియాలో అతిపెద్ద నోటైన ఇరవై వేల రూపయా మీద వినాయకుడి బొమ్మ ఉంటుందేం?

6) అమెరికా మాజీ అధ్యక్షుడు బారక్ ఒబామా తన జేబులో ఎప్పుడూ హనుమంతుడి చిత్రపటాన్ని పెట్టుకొని ఉంటాడెందుకూ?

7) యోగ, ప్రాణాయామాలకు ఈరోజు ప్రపంచంలో అంత గుర్తింపెందుకుంది?

8)వేల సంవత్సరాల క్రితమే భారతీయ యోగులు భూమి గుండ్రంగా ఉందని చెప్పారేం?

9) 'లుప్త', 'హంస' అంటే సంస్కృతంలో కనుమరుగవుతున్న హంస. విమానం ఆకాశంలో పైపైకి ప్రయాణిస్తున్నాయి ఎందుకు?

## ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు జ్యోత్స్న



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక, గవరపాలెం కు చెందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని ఆడారి జ్యోత్స్న స్థానిక వేల్పుల వీధి రాందేవ్ జిమ్ లో శిక్షణ పొందుతూ ఇటీవల ఫెడరేషన్ కప్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రజిత పతకం సాధించిందిమే నెలలో జరిగే ఏషియన్ పోటీల్లో పాల్గొనేందుకు గాను స్థానిక క్రీడా ప్రోత్సాహకులు అభినందించి, ఆర్థికంగా సాయం అందించారు. ఆర్థిక సాయం అందించి ప్రోత్సహిస్తున్నసోదర సంక్షేమ సంఘం , కొణతాల సత్యనారాయణ, యల్లపు నూకరాజు , కొణతాల రామకృష్ణ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఏషియన్ పోటీల్లో తప్పక విజయం సాధించి మన ప్రాంతానికి, మన దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకు వస్తానని తెలిపింది. ఈ సందర్భంగా తనను ప్రోత్సహించిన బీశెట్టి కృష్ణ అప్పారావు, శిలపరశెట్టి బాబీ లకు జ్యోత్స్న కృతజ్ఞతలు తెలిపారు.

## నాడు - నేడు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన డిప్యూటీ సిఎం



**కోటపాడు, (విశాఖ సమాచారమ్):** నాడు నేడు పాఠశాలల అభివృద్ధి పనులలో భాగంగా ఎ. కోడూరు లోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 72 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అదనపు తరగతులు భవన నిర్మాణ పనులను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పరిశీలించి, నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా పనులు చేయాలని సూచనలు చేసి, స్లాబ్ నిర్మాణ పనిని పర్యవేక్షించారు. ఈ పాఠశాలకు నూతన భవనం నిర్మాణం ద్వారా మరో 6 అదనపు తరగతి గదులు అందుబాటులో వస్తాయని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్, పాఠశాల సిబ్బంది ఆయనతో ఉన్నారు.

# విశాఖ జిల్లాను దోచుకుంటున్న వైసీపీ ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ జిల్లాను సర్వనాశనం చేశారని ప్రభుత్వ ఆస్తులన్నీ తాకట్టు పెట్టారని ప్రజలకు ఆరోగ్యాన్ని కాపాడే కేజీహెచ్ ని కూడా వదలకుండా నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆదాయం వచ్చే గంగవరం పోర్టు 32 వేల కోట్లు ప్రభుత్వ ఆస్తిని ఆదాని గ్రూపుకి 642 కోట్లకు అమ్మి వేయవలసిన అవసరం ఏమొచ్చిందని ఇది జగన్ రెడ్డి కను సన్నులలోనే జరిగిందని దీనికి సమాధానం చెప్పాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే సముద్రపు ఒడ్డున ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ కు గుర్తింపు ఉన్నదాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్నామని పదేపదే ప్రకటనలు చేస్తున్న ఉత్తరాంధ్ర మంత్రులు గాని పార్లమెంటు సభ్యులు గాని ఒక్క రోజు కూడా పార్లమెంట్లో గాని రాజ్యసభలో గానీ గొంతు విప్పలేదని, ఉత్తరాంధ్ర ప్రజలను ముమ్మాటికి మోసం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారనినాగ జగదీష్ మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్లో ప్రభుత్వం వాటాగా ఉన్న 27 వేల ఎకరాల భూమిని పోక్సో కంపెనీతో ఢిల్లీలో మంతనాలు చేసి దోచుకోవడానికి తెరవ వెనుక నుండి ప్రయత్నాలు చేశారని స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగస్తులు రాజకీయ పక్షాలు ఆందోళన చేయడంతో వైసీపీ సర్కారు శాసనసభలో తీర్మానం చేసి మౌనవ్రతం వహిస్తున్నారని నాగ జగదీష్ ఏద్దేవా చేశారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పోలవరం ప్రాజెక్ట్, బాబు జగ్జీవన్ రామ్ సృజల స్రవంతి ప్రాజెక్టు లను అభివృద్ధి చేయడానికి ముందుకు రాక పోగా బడ్జెట్లో నిధులు కేటాయింపు తగ్గిస్తూ ఎటువంటి పనులు చేపకట్టపోవడం రైతులను ప్రజలను మోసగించడమేనని బిల్డి ఏపీ పేరుతో సన్న కారు చిన్న కారు బీసీ ఎస్సీ ఎస్టీ భూములను దోచుకొని వైసీపీ నాయకులు కార్యకర్తలు కోట్ల రూపాయలు దిగమింగారిని నాగ జగదీష్ ఘాటుగా విమర్శలు చేశారు. విశాఖ జిల్లాలో అనేకమైన భూములను ఎలమంచిలి నియోజకవర్గ అచ్యుతాపురం మండలం చౌడుపల్లి లే అవుట్ లో మాజీ మంత్రి వియ్యంకుడు వేసిన లేఅవుట్ లో 200 కోట్లు విలువైన అటవీ, రెవెన్యూ, రాజకీయ బాధితులకు కేటాయించిన 20 ఎకరాల భూములు కలిపేసుకున్నారని ప్రభుత్వ పెద్దల సహకారం ఉండడం వల్ల జిల్లా యంత్రాంగం చూసి చూడనట్టు ఉన్నారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. అనకాపల్లి నియోజకవర్గంలో కసింకోట మండలంలో విస్సన్నపేట గ్రామానికి ఆనుకుని ఉన్న 660 ఎకరాల్లో భూముల్లో వేసిన లేఔట్ లో దళితుల భూములు కొండలు, వాగులు వంకలు ఆక్రమించుకొని రోడ్లు వేసిన సంబంధిత రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఆర్డీఓ విచారణ చేసిన రిపోర్టును బహిరంగం చేయాలని డిమాండ్ చేసిన జిల్లా మంత్రి అమర్నాథ్ కనుసన్నలలో జరిగిన భూభాగతంపై మంత్రి నోరు మెదకపోకపోవడంతో మంత్రికి వాటాలు ఉన్నట్లు స్పష్టం అవుతుందని నాగ జగదీష్ అన్నారు. విలేఖలు సమావేశంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి సూరే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాదక ద్రవ్యాలు సాగు చేయడం, రవాణా, అమ్మకాలపై నిఘా పెంచుతూ ఉక్కు పాదం మోపాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల నిరోదక శాఖ రూపొందించిన జాయింట్ యాక్షన్ ప్లాన్ అమలుపై సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గౌతమి శాలి తో కలిసి పోలీసు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు నెలవారీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించాలన్నారు. గంజాయి వంటి పంటలు సాగు చేయడం, రవాణా చేయడం నివారణపై పటిష్ట మైన ప్రణాళికను రూపొందించాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాల ను అరికట్టేందుకు ప్రతిచోట్ల ముఖ్యంగా విద్యా సంస్థల గోడల పై టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలన్నారు. దీనికోసం స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలన్నారు. మత్తు కల్గించే పదార్థాలను రవాణా చేసే వారి మీద విక్రయించే షాపులపై నిఘా పెట్టాలన్నారు. ముఖ్యంగా మైనర్లకు మద్యం, పొగాకు, గంజాయి విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరిస్తూ, విద్యాసంస్థల్లో హోర్డింగులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. ఫిర్యాదు చేసేందుకు 14500 టోల్ ఫ్రీ నంబర్లను ప్రదర్శించాలన్నారు. మాధకద్రవ్యాలు నిరోధానికి మండల స్థాయి గ్రామస్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు.

మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వాడకం, రవాణా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 14500 టోల్ నెంబర్ కి కాల్ చేయాలన్నారు. ఈ నెంబర్ అందరికీ తెలిసేలా ప్రదర్శించేలా తగిన చర్యలు చేపట్టాలని విద్యా శాఖ అధికారులకు ఆదేశించారు. రైలు బస్సులలో మత్తు పదార్థాల రవాణా గుర్తించిన వెంటనే ఆర్టీసీ, రైల్వే సిబ్బంది పోలీసు కు సమాచారం ఇవ్వాలని రైల్వే ప్రజా రవాణా సంస్థల అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారిని గూర్చి రిహబిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో నిర్వహించే పౌర హక్కుల అవగాహన సదస్సుల్లో కూడా ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియ జేయాలన్నారు.పోలీసు సూపరెంటెండెంట్ గౌతమి శాలి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల విక్రయాల నిఘాపై, రవాణా అరికట్టెందుకు చేపడుతున్న ప్రణాళికలు వివరించారు. మన జిల్లాలో గంజాయి పంటను సమూలంగా నాశనం చేశామని తెలిపారు. పోలీసులు, ప్రత్యేక బృందాలు, ఇంటెలిజెన్స్ వర్గాలు నిరంతరం నిఘాలో ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా నర్సీపట్నం గొలిగొండ కేడీపేట మొదలైన చోట్ల ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయ్ భాస్కర్, అనకాపల్లి,నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అధికారులు చిన్ని కృష్ణ, జయరాం, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు,

డీఎస్పీలు మళ్ల మహేశ్వరరావు, పి. శ్రీనివాసరావు, కె.ప్రవీణ్ కుమార్, జిల్లా సిఐలు, రైల్వే ఆర్టీసీ పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 7 నుండి 14 వరకు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలంలో గల పిసినకాడ గ్రామ సచివాలయంలో ఏప్రిల్ 7 తారీఖు నుండి 14 వ తారీకు వరకు జరగబోయే మా నమ్మకం నువ్వే జగ నన్న కార్యక్రమంలో భాగంగా సచివా లయంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం జరిగింది. సమా వేశం ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల ఏడో తారీఖున ప్రారంభం కాబోయే మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ప్రతి ఒక్క కన్వీనర్ , గృహసారథులు వాళ్లకు కేటా యించిన ఇళ్లకు వెళ్లి మన ప్రభుత్వంలో జరిగే మంచిని వివరించి వారి నుంచి స్పందన తీసుకొని 8296082960 నంబర్ కి కాల్ చేయించి మా నమ్మకం నువ్వే జగనన్న అని ప్రతిఒక్కరూ తెలియజేసేలా కార్యక్రమం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యల్లపు రమేష్,శంకరం సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, పెద్దాడ రామ్ శంకర్ కరణం సత్తిబాబు, దాడి రాము ,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకుడి దారుణ హత్య అల్లూరి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెద వలస పంచాయతీ చాతరాతి పాలెంలో మద్యం మత్తులో ఒక యువకునికి దారుణ హత్య చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులు ఎయిర్టెల్ సెల్ టవర్ల నిర్మాణానికి పనికివచ్చారు. వారు ఆదివారం సాయంకాలం మద్యం తాగి గొడవలు పడ్డారు. అందులో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సంతోష్ అరేటా(26)ను ఈ అర్ధ రాత్రి ముఖేష్ జాలోకర్ గొడ్డలితో నరికి హత్య చేశాడు. సంతోష్ ను గొడ్డలితో నరికి హత్య చేసిన అనంతరం హంతకుడు ముఖేష్ జాలోకర్ సెల్ టవర్ ఎక్కడు. సంఘటన స్థలానికి చేరుకున్న జీకే వీధి సిఐ అశోక్ కుమార్,ఎస్సై అప్పలసూరి నిందితున్ని సెల్ టవర్ నుండి దింపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అక్క చెల్లెమ్మల ఆనందమే అంతిమ లక్ష్యం



**విజయనగరం:** అర్హతే ప్రామాణికంగా.. అక్క చెల్లెమ్మల ఆనందం, సంతోషమే అంతిమ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. ఎలాంటి మధ్యవర్తిత్వం లేని పూర్తి పారదర్శకతతో కూడిన పాలన రాష్ట్రంలో సాగుతోందని తద్వారా అట్టడుగు వర్గాల వారు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని, అన్ని రకాల ప్రయోజనాలను పొందగలుగుతున్నారని ఉద్ఘాటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల కష్టాలను గుర్తించారు కాబట్టే అన్ని వర్గాలకు సమాన ప్రయోజనాలు కలిగేలా పాలన సాగిస్తున్నారని కితాబిచ్చారు.

వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాల్లో భాగంగా స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. విజయనగరం పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి విచ్చేసిన స్వయం సహాయక సంఘాల సభ్యుల సమక్షంలో అట్టహాసంగా సంబరాలను నిర్వహించారు. ఆసరా పథకం తాలూక ఉద్దేశాలను, లక్ష్యాలను ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు వివరించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం అక్క చెల్లెమ్మలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి స్వయం సహాయక సంఘాల సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. మూడో విడతలో భాగంగా విజయనగరం పట్టణంలోని 3,381 గ్రూపులకు చెందిన 33,113 మంది సభ్యులకు రూ.24.90 కోట్లు, గ్రామీణ ప్రాంతంలోని 794 గ్రూపులకు చెందిన 8,413 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.5.15 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. మొత్తంగా 4,175 గ్రూపులకు చెందిన 41,526 అక్క చెల్లెమ్మల ఖాతాల్లో రూ.30.05 కోట్లు జమ అయ్యాయని పేర్కొన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తద్వారా ఆర్థిక స్వావలంబన కలుగుతుందని పేర్కొన్నారు. ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్న అక్కచెల్లెమ్మలు సంతోషంగా కుటుంబ జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు. ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఇచ్చిన హామీలను తు.చ తప్పకుండా అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఈ సందర్భంగా వీరభద్ర స్వామి గుర్తు చేశారు. ఆసరా పథకంలో భాగంగా గతంలో ఉన్న బకాయిలను పూర్తిగా మాఫీ చేసి కొత్తగా రుణాలను అందించామని తద్వారా ఎంతో మహిళలు ఉపాధి పొందారని, వ్యాపారాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

**అధికారుల సహకారంతోనే పేదలకు సేవలు**

ప్రభుత్వం నుంచి అందే ప్రతి పథకం తాలూక ఫలాలను పేదలకు అందించటంలో అధికారుల సహకారం అభినందనీయమని, ముఖ్యంగా సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్న సేవలు శ్లాఘనీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. ఎలాంటి సిఫార్సులు అవసరం లేకుండా అర్హతున్న ప్రతి ఒక్కరికీ అధికారుల సహకారంతోనే సులభంగా ప్రభుత్వ సేవలు అందుతున్నాయని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య ఉన్న సమన్వయం వల్లే ఆశించిన మేర ఫలితాలు వస్తున్నాయని పేర్కొన్నారు.

**రాష్ట్రంలోనే మొదటి మహిళా పార్కు**

మహిళల సంక్షేమం, ఆరోగ్యం, సంతోషమే లక్ష్యంగా నియోజవర్గంలో పలు సేవలు అందిస్తున్నామని దానిలో భాగంగా స్థానిక మున్సిపల్ ఆఫీస్ సమీపంలో మహిళలకు ప్రత్యేకంగా పార్కు నిర్మిస్తున్నామని త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని స్వామి తెలిపారు. పార్కులో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, ఇతర వసతులతో పాటు స్విమ్మింగ్ పూల్ వసతి కూడా కల్పిస్తున్నామని చెప్పారు. బహుశా రాష్ట్రంలోనే మహిళల కోసం ప్రత్యేకంగా నిర్మించిన పార్కు మనదే అవుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు నిత్యం అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా స్వామి స్పష్టం చేశారు.

కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన పలువురు లబ్ధిదారులు తమ సంతోషాన్ని వేదికపైకి వచ్చి పంచుకున్నారు. చివరిగా కంటి వెలుగు పథకంలో భాగంగా డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా పలువురు విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేశారు.

ఆసరా వేడుకల్లో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసారపు రేవతి దేవి, డీఆర్డీఏ పీడీ కల్యాణ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు నాయుడు, మెప్మా పీడీ సుధాకర్, ప్రత్యేక అధికారి అరుణ కుమారి, నియోజకవర్గానికి ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, కార్పొరేటర్లు, అధిక సంఖ్యలో స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పెళ్లి కానుకలో హోమ్ థియేటర్ బాంబ్?..

## ఆన్ చేయడంతో పేలుడు- పెళ్లికొడుకు సహా ఇద్దరు మృతి



రెండు రోజుల కిందట పెళ్లి ఘనంగా జరిగింది. ఏమేం కానుకలు వచ్చాయోనని.. కుటుంబ సభ్యులంతా కలిసి గిఫ్ట్ ప్యాక్ లను విప్పి చూస్తున్నారు. ఇంతలో హోమ్ థియేటర్ కనిపించింది. ఎలా పని చేస్తుందో చూద్దామని అనుకున్నారు. దాని సెట్ చేసి, ఆన్ చేయగానే పెద్ద శబ్దంతో పేలిపోయింది. ఈ ఘటనలో పెళ్లి కొడుకు, అతడి సోదరుడు చనిపోయాడు. చత్తీస్‌గఢ్ లోని కబీర్‌ధామ్ జిల్లా చమరి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

చమరి గ్రామానికి చెందిన యువకుడు హేమేంద్ర మేరవి, అంజానా గ్రామానికి చెందిన యువతికి శనివారం అంగరంగ వైభవంగా పెళ్లి జరిగింది. బంధుమిత్రులు రకరకాల కానుకలు సమర్పించారు. సోమవారం ఉదయం 11.30 సమయంలో.. కుటుంబ సభ్యులంతా కలిసి పెళ్లి గిఫ్టులను ఓపెన్ చేస్తూ సంతోషంగా ఉన్నారు. అంతా సందడిగా ఉంది.

కానీ హోమ్ థియేటర్ పేలడంతో ఒక్క క్షణంలో పరిస్థితి మారిపోయింది. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు, గోడలు మొత్తం కూలిపోయాయి. హేమేంద్ర ఘటనాస్థలిలోనే చనిపోయాడు. అతని సోదరుడు రాజ్‌కుమార్‌తోపాటు మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాజ్‌కుమార్ చనిపోయాడు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డ వారిలో ఏడాదిన్నర చిన్నారి కూడా ఉన్నాడు.

పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హోమ్ థియేటర్ ప్రమాదవశాత్తు పేలిందా? లేక ఇందులో ఏదైనా కుట్ర దాగి ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తమకు గన్ పౌడర్ వాసన వచ్చిందని, స్పీకర్లలో పేలుడు పదార్థాలను ఉంచారని కుటుంబ సభ్యులు చెప్పారు. స్పీకర్ బాక్సుల్లో పేలుడు పదార్థాలను కూడా పోలీసులు గుర్తించారు. అయితే ఫోరెన్సిక్ రిపోర్టు రాకముందే స్పందించేందుకు పోలీసులు నిరాకరిస్తున్నారు.

"కొన్ని పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాం. ఫోరెన్సిక్ బృందం ఆధారాలను సేకరిస్తోంది" అని పోలీసులు తెలిపారు. కుట్రకోణంపై స్పందించేందుకు నిరాకరించారు. ఒకటిరెండు రోజుల్లో క్లారిటీ వస్తుందని చెప్పారు.

# 14 రోజుల పాటు యజ్ఞంలా 'జగనన్నే మా భవిష్యత్' క్యాంపెయిన్

**తాడేపల్లి:** ఇప్పటి వరకు ఎవరూ చేయని విధంగా వైయస్సార్‌సీపీ ప్రభుత్వం అత్యంత విస్తృతంగా, క్షేత్రస్థాయిలో ప్రచారం చేయనుంది. సీఎం జగన్ నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ ఏప్రిల్ 7న 'జగనన్నే మా భవిష్యత్' ప్రారంభించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా తాడేపల్లి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరులు సమావేశంలో సజ్జల రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం కలిసి 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించనున్నారు.

"ఈ ప్రచారం చారిత్రాత్మకమైనదిగా మరియు అసాధారణమైనది. వైయస్సార్‌సీపీ కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రజలకు తెలియజేస్తాం. 2 వారాల వ్యవధిలో (ఏప్రిల్ 7-ఏప్రిల్ 20వ తేది) వరకు రాష్ట్రంలో మొత్తం 1.6 కోట్ల కుటుంబాలకు 7 లక్షల మంది పార్టీ కార్యకర్తలతో విస్తృతంగా ప్రచారం చేయనున్నాం," అని సజ్జల ప్రకటించారు.

గత 3-4 నెలలుగా ప్రతి కార్యకర్తతో నేరుగా సంప్రదింపులు జరుపి దిశానిర్దేశం చేస్తున్నారని తెలిపారు. అత్యంత వేగంగా, సమర్థవంతంగా ప్రజలకు ఎలా చేరువ అవ్వాలనే అంశాల పై మండలాల వారీగా శిక్షణ అందించామని అన్నారు. ఈ ప్రచార ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటికి చేరుకుని గత టీడీపీ ప్రభుత్వం హయాంలోని ప్రజలకు అందించిన సంక్షేమం, పాలన విధి విధానాల తేడాను ప్రస్తుత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంతో పోల్చిచూపి ప్రజలకు తెలియజేయాలనే ఆలోచనతోనే ముందుకు సాగనుందని అయన వివరించారు.

**14 రోజుల్లో రాష్ట్రంలోని 1.6 కోట్ల కుటుంబాలను చేరుకోవటమే ముఖ్య లక్ష్యం**

" 'మా నమ్మకం నువ్వే జగన్' అనే ప్రచార నినాదం ప్రజల నుంచి వచ్చినదే. 12,000 గ్రామ, వార్డు సచివాలయాల్లో అట్టడుగు స్థాయి ప్రజలతో అనేక చర్చలు నిర్వహించగా వీటిలో తెలిసిన విషయమేమిటంటే ప్రజలు సీఎం జగన్ ను తమ నాయకుడిగా నమ్మటమే ఈ విధంగా ప్రచారం నినాదం వచ్చింది," సజ్జల అన్నారు. ఏప్రిల్ 7న జరగబోయే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమ ప్రారంభోత్సవంలో వైయస్సార్‌సీపీ ఏకకాలంలో ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు 175 నియోజకవర్గాల్లో విలేకరుల సమావేశాలు నిర్వహించనున్నారని సజ్జల తెలిపారు. గడప గడపకు వెళ్లి సీఎం జగన్ ఎలా పనిచేశారో నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుని, ప్రజా సంక్షేమం అనే సందేశాన్ని చివరి మైలు వరకు ప్రతి కార్యకర్త తీసుకెళ్లనున్నారని సజ్జల అన్నారు.

# భూమి దిశగా దూసుకొస్తున్న భారీ ఆస్టాయిడ్

అంతరిక్షం నుంచి దూసుకొచ్చే ఆస్టాయిడ్లు భూమిని ఢీకొంటే మానవ జీవితానికి భారీ విపత్తు సంభవించవచ్చు. ఈ నేపథ్యంలో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ జెట్ ప్రొపల్షన్ లాబొరేటరీ రాబోయే రోజుల్లో భూమికి గ్రహశకలాల ముప్పు ఉందని, సాపేక్షంగా ఇవి అతి సమీపంగా వస్తాయని హెచ్చరించింది. ఏప్రిల్ మొదటి వారంలోనే ఐదు గ్రహశకలాలు భూమికి చేరువుగా వస్తున్నట్టు నాసా తెలిపింది. వీటిలో రెండు గ్రహశకలాలు ఒకే రోజు సమీపంగా వస్తుండటం గమనార్హం.

ముఖ్యంగా నాసా గ్రహశకలం వాచ్ డాష్‌బోర్డ్ భూమికి సాపేక్షంగా దగ్గరగా ఉండే గ్రహశకలాలు, తోకచుక్కలను ట్రాక్ చేస్తుంది. ఆస్టాయిడ్ ప్రయాణ విధానం, వ్యాసం, సాపేక్ష పరిమాణం, భూమి నుంచి ఉన్న దూరం, వచ్చే తేదీ మొదలైన వివరాలు డ్యాష్‌బోర్డులో ఉంటాయి.

ఆస్టాయిడ్ 2023 FU6:45 అడుగుల పరిమాణంలో ఉండే చిన్న ఆస్టాయిడ్ భూమికి సమీపంగా ఏప్రిల్ 3 న భూమికి సమీపంగా వచ్చింది. ఆ సమయంలో రెండింటికి మధ్య దూరం 1,870,000 కిలోమీటర్ల దూరం.



ఆస్టాయిడ్ 2023 FS11: 82 అడుగుల ఈ గ్రహశకలం విమానం పరిమాణంలో ఉంటుంది.. ఇది కూడా ఏప్రిల్ 3న భూమికి సమీపంగా 6,610,000 కిలోమీటర్ల దూరంలో ఉంది.

ఆస్టాయిడ్ 2023 FA7: 92 అడగులు పరిమాణంలో ఓ పెద్ద విమానం సైజులో ఉండే ఈ గ్రహశకలం ఏప్రిల్ 4న భూమికి సమీపంగా వస్తుంది. భూమికి 2,250,000 కి.మీ. దూరంలో వస్తుంది.

ఆస్టాయిడ్ 2023 FQ7: ఏప్రిల్ 5న 65 అడుగుల పొడవుతో ఇంటి పరిమాణంలో ఉండే ఈ గ్రహశకలం భూమికి 5,750,000 కిలోమీటర్ల సమీపానికి రానుంది.

ఆస్టాయిడ్ 2023 FZ3: రాబోయే గ్రహశకలాలలో అతి పెద్ద గ్రహశకలం. ఇది ఏప్రిల్ 6న భూమిని దాటి వెళుతుందని అంచనా వేస్తున్నారు. 150 అడుగుల వెడల్పు గల గ్రహశకలం 67,656 కిలోమీటర్ల వేగంతో భూమి వైపు దూసుకొస్తుంది. ఇది భూమికి 4,190,000 కి.మీ సమీపానికి వస్తుంది. అయినప్పటికీ ప్రమాదకరం కాదు..

కిలోమీటరు కంటే ఎక్కువ వెడల్పు ఉన్న 850తో సహా అన్ని పరిమాణాలలో ఉన్న దాదాపు 30,000 గ్రహశకలాలు భూమికి సమీపంలో ఉన్నాయి. 'నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్స్'లోని వీటి వల్ల రాబోయే 100 ఏళ్ల భూమికి ముప్పు ఉండదని అంటున్నారు.

మన సౌర వ్యవస్థ ఏర్పడిన తర్వాత గ్రహశకలాలు మిగిలి ఉన్నాయి. మన సౌర వ్యవస్థ సుమారు 4.6 బిలియన్ సంవత్సరాల కింద వాయువులు, ధూళి మేఘాలతో ఏర్పడింది. ఇది జరిగినప్పుడు చాలా పదార్థం మేఘం మధ్యలో పడిపోయి సూర్యుడు ఏర్పడ్డాడు. మేఘంలోని కొన్ని ధూళి గ్రహాలుగా మారాయి.

ఇటీవల NASA ప్లానెటరీ డిఫెన్స్ కోఆర్డినేషన్ ఆఫీస్ దాదాపు ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్ పరిమాణంలో కొత్తగా కనుగొన్న గ్రహశకలం 23 సంవత్సరాల తర్వాత ప్రేమికుల రోజున భూమిని ఢీకొనే చిన్న అవకాశం ఉందని పేర్కొంది.

# మాదక ద్రవ్యాల వాడకాన్ని అరికట్టాలి

**విజయనగరం:** మాదక ద్రవ్యాల వాడకాన్ని జిల్లాలో పూర్తిగా అరికట్టాలని, వీటి రవాణాపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు ఒక్కసారి అలవాటు పడితే, దానిలోనుంచి రావడం కష్టమని, అందువల్ల ముందే మేల్కోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలను అరికట్టడం ఒక సామాజిక బాధ్యతగా ప్రతీఒక్కరూ పరిగణించాలని సూచించారు. మంగళవారం జూమ్ కాన్ఫరెన్సు ద్వారా మెడికల్ అధికారులతో మాట్లాడారు.



పాఠశాల విద్యార్థులు పరీక్షలు కారణంగా వత్తిడికి లోనయ్యే అవకాశం ఉన్నందున వారి పై ఒక కన్నేసి ఉంచాలన్నారు. వాలంటీర్స్ సహకారం తో గుర్తించాలన్నారు. ఎం.పి.డి.ఓ, ప్రజా ప్రతినిధుల సహకారం తో అవగాహన కలిగించడానికి ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించాలన్నారు. గృహాలలో ఎక్కడైనా హింస జరుగుతున్నట్లు వైద్యుల దృష్టికి వచ్చినా , అనుమానాస్పద ప్రవర్తన కలిగి ఉన్నా వారికి కౌన్సెలింగ్ చేయాలన్నారు.

మాదక ద్రవ్యాల బారిన పడితే యువత జీవితాలు నాశనం అవుతాయని, అందువల్ల వీటి వినియోగంవల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలు, మద్యం, పొగాకు, గంజాయి, నాటుసారా, ఇతర మత్తును కల్గించే పదార్థాల అక్రమ వినియోగాలపై ముఖ్యంగా వసతి గృహాలపై దృష్టిపెట్టి, విద్యార్థుల అలవాట్లను గమనించాలని సూచించారు. మద్యానికి బానిస అయినవారికి, ఆ అలవాటును మాన్పించడానికి పరివర్తన శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. బడిమానేసిన విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా, వారికి ఏదో ఒక అంశంలో నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల పట్ల ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించడమే, వీటి నియంత్రణకు మేలైన మార్గమని స్పష్టం చేశారు. వైద్యులు దీనిని సామాజిక బాధ్యత గా భావించాలన్నారు.

# గిరిజన ప్రజలకు హైజానిక్ కిట్స్ పంపిణీ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం పార్వతీపురం మండలం వెలగవలస పంచాయతీ పిండి లోవ గిరిజన గ్రామములోని గిరిజన ప్రజలకు హైజానిక్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మంచి పల్లి శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే విద్యార్థులు చదువులపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపించాలని కోరారు. రక్తహీనతతో బాధపడుతున్న గిరిజన ప్రజలకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. గిరిజన మహిళలకు చీరలను, చిన్నపిల్లలకు బిస్కెట్స్, చాక్లెట్ లను ఇవ్వడం జరిగింది. గిరిజన యువకులకు పెద్దలకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి బి. నాగభూషణ రావు, కోశాధికారి పెంట పాటి సూర్యారావు, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చుక్క భాస్కర్ రావు, గెంబలి గణేష్, బోటు రామకృష్ణ, సర్పంచ్ మెల్లిక వెంకయ్య, సెక్రటరీ గుజ్జల పకీరు, ఉపాధ్యాయులు, జీవితకాల సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు, జిల్లా కోఆర్డినేటర్ యమ్మల జనార్ధన రావు పాల్గొన్నారు.

# ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి



**విజయనగరం:** ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాల్సి ఉంటుందని, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. ఉద్యోగులకు క్రమశిక్షణ, అంకితభావం తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు. ఎపి సివిల్ సర్వీసెస్ కాండక్ట్ రూల్స్‌పై సర్వేయర్లు, విఆర్ఓలు, సచివాలయ సిబ్బందికి కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణను సద్వినియోగం చేసుకొని, వివిధ అంశాలపై సంపూర్ణ అవగాహన ఏర్పాటు చేసుకోవాలన్నారు. చట్టాలను, ప్రభుత్వ నిబంధనలను ఉద్యోగులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగీ ప్రభుత్వంలో ఒక భాగమేనని స్పష్టం చేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా, నమ్రతగా, ఆచితూచి మాట్లాడాలని సూచించారు. తాము ప్రభుత్వ ప్రతినిధులమన్న విషయాన్ని నిరంతరం మననంలో ఉంచుకోవాలన్నారు. ప్రతీఒక్కరికీ వృత్తిపరమైన క్రమశిక్షణ చాలా అవసరమన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుందని, దీనినినుంచి బయట పడటానికి సంగీతం, చిత్రలేఖణం, రచన తదితర కళలను అలవాటు చేసుకోవాలని సూచించారు. దాదాపు వందేళ్ల తరువాత ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న భూముల రీసర్వేలో భాగస్వాములు అవుతున్నందుకు గర్వపడాలని కోరారు. పనిలో మమేకం కావాలని, ఆ పనిలోనే ఆనందాన్ని పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కెఆర్ఆర్‌సి ప్రత్యేక ఉప కలెక్టర్ సూర్యనారాయణ, సర్వేశాఖ ఎడి టి.త్రివిక్రమరావు, జిల్లా శిక్షణా కేంద్రం మేనేజర్ ఎన్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# మన్యం జిల్లా ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా శ్రమదానం

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడి మంగళ వారానికి ఏడాది పూర్తి అయింది. ఆవిర్భావ దినోత్సవం చేయాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. వినూత్నంగా చేస్తే బాగుంటుందని ఆలోచించింది. అపుడు.. ఆవిర్భావ దినోత్సవం రోజున శ్రమదానం నిర్వహించి ఒక సందేశాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నేతృత్వంలో శ్రీకారం చుట్టింది జిల్లా యంత్రాంగం. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో పాటు పోలీస్ సూపరింటెండెంట్ వి. విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, అదనపు పోలీసు సూపరింటెండెంట్ డా. ఓ.దిలీప్ కిరణ్, జిల్లా అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జూనియర్ కళాశాల, టౌన్ పోలీస్ స్టేషన్, రెవిన్యూ డివిజనల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ బంగళా వరకు గల రహదారిలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం, ప్రహరీ గోడలకు సున్నం వేసి సుందరంగా తీర్చిదిద్దారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పోలీస్ సూపరింటెండెంట్ వి. విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, అదనపు పోలీసు సూపరింటెండెంట్ డా. ఓ.దిలీప్ కిరణ్ లు స్వయంగా గోడలకు సున్నం వేసి, చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేసి, కాలువల్లో పేరుకు పోయిన పూడికలను తొలగించి స్ఫూర్తిని, ప్రేరణను కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ జిల్లా ఆవిర్భావ దినోత్సవం వివిధ రకాలుగా చేయవచ్చని, ఒక మంచి సందేశం అందించాలని శ్రమదానం చేశామన్నారు. ప్రతీ అంశంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలి అనేది కర్తవ్యం అన్నారు. అదే కర్తవ్యం, సంకల్పంతో పనిచేస్తున్నామని ఆయన చెప్పారు. గత ఏడాది కాలంలో జిల్లా మొట్ట మొదటి పరిపాలనా బృందంలో గల అధికారులు, సిబ్బంది చక్కగా పనిచేశారని కొనియాడారు. చక్కటి ప్రణాళికలతో, మంచి ప్రయత్నంతో లక్ష్యాలు సాధించామని అన్నారు. ఇదే స్ఫూర్తి, పట్టుదల, అంకితభావంతో రానున్న రోజుల్లో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సుందర పట్టణంగా తీర్చిదిద్దడంలో పట్టణ ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. జిల్లాలో ప్రతి ఎకరాకు పూర్తి స్థాయిలో సాగునీరు అందినపుడు, ప్రతి ఎకరాలో పంట వేసి అధిక దిగుబడులు సాధించినప్పుడు, ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారినపుడు, ప్రతి కుటుంబం ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడు, ప్రతి ఒక్కరూ అవగాహనతో ఆరోగ్య సేవలకు చేరువైనపుడు, ఇలా అన్ని రంగాల్లో సర్వతోముఖ అభివృద్ధి సాధించినప్పుడు పెద్ద ఎత్తున వేడుకలు చేసుకుందామని సూచించారు. జిల్లా అభివృద్ధికి అందరూ సిద్ధం అనే సందేశంతో శ్రమదానంకు ఉపక్రమించామని వివరించారు. జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు, ప్రతినిధులు తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. పోలీస్ సూపరింటెండెంట్ వి. విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ జిల్లా ఆవిర్భావ దినోత్సవం వినూత్నంగా నిర్వహించుటకు శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ ను అభినందించారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు సంతృప్తికర సేవలు అందించాలని ఆయన కోరారు. శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని స్ఫూర్తిదాయక పనులు చేసిన వైద్య ఆరోగ్య శాఖ బృందానికి, పశు సంవర్థక - టి.పి.ఎం.యు బృందం, పోలీసు బృందం, ఐసిడిఎస్ బృందానికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేశన్ బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత, డి.ఎస్.పి బలివాడ నాగేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి డా. ధవళ భాస్కరరావు, జిల్లా పశు సంవర్థక అధికారి డా. ఏ. ఈశ్వర రావు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, మునిసిపల్ కమీషనర్ ఎం.రామ అప్పల నాయుడు, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా మొదటి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఐ ఎఎస్ ని కలెక్టర్ కార్యాలయంలోను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ని ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని నూతనంగా ఏర్పాటు కాబడిన జిల్లాను ఏడాది కాలంలో మంచి అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను, పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంలో, జిల్లా శాంతిభద్రత పరిరక్షణ మరియు స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు చేయడంలో విశేష కృషి చేసినందుకు గాను ఇరువురి అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసి జిల్లాను మును ముందు కూడా మరింత అభివృద్ధి పథంలో నడపాలని కోరుకుంటూ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించచడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక వార్డు కౌన్సిలర్ సభ్యులు చీకటి అనురాధ, అర్ చిన్నం నాయుడు, మాజీ కౌన్సిలర్ రెడ్డి రవి కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు పల్లె భాను ప్రకాష్, బి ఆదినారాయణ, ఎస్ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం హేయమైన చర్య



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం హేయమైన చర్య అని యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొ ర్ర సూరిబాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా లో ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ పై, ఆయన ఎంపీ పదవిపై కక్షపూరితమైన అనర్హత వేటు వేయడం, అధికార నివాస గృహాన్ని కాళీ చేయించడాన్ని నిరసిస్తూ అల్లూరి జిల్లా వ్యాప్తంగా పోస్ట్ కార్డుల ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ ఉద్యమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. 2024లో రాహుల్ గాంధీ ఖచ్చితంగా ప్రధానమంత్రి అవుతారని, ఈ దేశానికి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే దేశంలో ఉన్న పేద ప్రజలకు కష్టాల నుంచి విముక్తి ఉంటుంది కాబట్టి రాహుల్ గాంధీని ప్రధానిని చేసేంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

## ప్రతిష్టను పెంచండి



**విజయనగరం:** సమర్ధవంతమైన పనితీరుతో, రెవెన్యూ సర్వేశాఖల ప్రతిష్టను పెంచాలని, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ కోరారు. రీ సర్వేలో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఎపి సివిల్ సర్వీసెస్ కాండక్ట్ రూల్స్‌పై సర్వేయర్లు, విఆర్ఓలు, సచివాలయ సిబ్బందికి కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ, రీ సర్వే రాష్ట్రంలో జరుగుతున్న అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమంగా పేర్కొన్నారు. రీసర్వేలో మన జిల్లా 60శాతం పూర్తి చేసుకొని ఇప్పటికే ముందంజలో ఉందని, మొత్తం ప్రక్రియను త్వరగా పూర్తిచేసి, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని కోరారు. దాదాపు వందేళ్ల తరువాత చేపట్టిన రీసర్వే ప్రక్రియలో, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం ఎంతో ముందుందని చెప్పారు. దీనికి సచివాలయ వ్యవస్థే కారణమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో కూడా ఉన్నత విద్యార్హతలతో కూడిన సుశిక్షితులైన సిబ్బంది అందుబాటులో ఉండటం వల్ల ఏ ప్రభుత్వ కార్యక్రమాన్ని అయినా విజయవంతంగా అమలు చేయగలుగుతున్నామని అన్నారు. ఇంత గొప్ప నెట్‌వర్క్ ఏ రాష్ట్రంలోనూ లేదని, అందుకే మన సచివాలయ వ్యవస్థ ఇతర దేశాలకు సైతం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.

ఎన్నో వివాదాలకు భూములే కారణమని, రీ సర్వే పూర్తి అయితే చాలా వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. చట్టాల ఆధారంగా ప్రభుత్వ పాలనా వ్యవస్థ పనిచేస్తుందని, అందువల్ల చట్టాలు, ప్రభుత్వ నిబంధనల పట్ల సిబ్బంది సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని సూచించారు. సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది తమ జాబ్ చార్ట్ పట్లా, విధులు, నిబంధనలు, చట్టాలపై పట్టు పెంచుకోవాలన్నారు. సర్వేయర్లు ఒకరకంగా లీగల్ అసిస్టెంట్లుగా పేర్కొన్నారు. రెవెన్యూ, సర్వే శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మనకు ఎంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉందని, దానిని వినియోగించుకోవాలని జెసి కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కెఆర్ఆర్‌సి ప్రత్యేక ఉప కలెక్టర్ సూర్యనారాయణ, సర్వేశాఖ ఎడి టి.త్రివిక్రమరావు, జిల్లా శిక్షణా కేంద్రం మేనేజర్ ఎన్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ట్యాబ్‌లను పూర్తిస్థాయిలో వినియోగించాలి



**విజయనగరం:** ఎంతో విలువైన కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందజేసిందని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించేలా చూడాలని ఉపాధ్యాయులను, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. ఈ కంటెంట్‌లో ఉన్న ప్రతీ సబ్జెక్టుకు సంబంధించిన క్లాస్ టెస్టును విద్యార్థులు చేత చేయించాలని సూచించారు.

మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం, ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత విద్యపట్ల వారి భవిష్యత్ ప్రణాళికలను తెలుసుకున్నారు. కేవలం ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి కోర్సులే కాకుండా, సిఏ, లా తదితర ఎన్నో ప్రత్యామ్నాయ అవకాశాలు ఉన్నయని చెప్పారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలని, ఉపాధ్యాయులకు సూచించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను తనిఖీ చేశారు. వాటి వినియోగం, సబ్జెక్టు టెస్టుల నిర్వహణ, టెస్టుల్లో వచ్చిన మార్కులపై ఆరా తీశారు. ట్యాబ్ ద్వారా అందిస్తున్న కంటెంట్ అర్థం అవుతుందా లేదా అని విద్యార్థులను ప్రశ్నించారు. డిక్షనరీ వినియోగించే విధానాన్ని పరిశీలించారు. బాగా చదువుకొని, మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు.

ఈ తనిఖీలో ఎంపిడిఓ జి.గిరిబాల, ఎంఈఓ ఎ.కృష్ణారావు, కెజిబివి ప్రిన్సిపాల్ బి.ఉమ పాల్గొన్నారు.

## వాలంటరీ గాంధీ కీ ఘనంగా సన్మానం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామ సచివాలయం పరిధిలో గ్రామ వాలంటీర్ గా పని చేస్తున్న వెళ్ళంకి గాంధీ తన క్లస్టర్ పరిధిలో 99%శాతం ఇంటి పన్నులు వసూలు చేయడం తో గ్రామ పంచాయతీ కార్యాలయం లో వాలంటీర్ గాంధీ ని గ్రామ పంచాయతీ ఈఓ కృష్ణ మోహన్ శాలువాతో సత్కరించి ట్రాలీ సూట్ కేస్ బహుమతి గా అందజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ పందల దేవా, ఎంపీటీసీ ఫ్లోర్ లీడర్ పూడి దేవా, సచివాలయం కన్వీనర్ కోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు నష్టం కలిగిస్తున్న వైకాపా



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** గిరిజన పక్షపాతి అని గొప్పలు చెప్పుకునే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆ గిరిజనులకే అన్యాయం చేసేందుకు బోయ వాల్మీకులు, బెంతు ఒరియాలను గిరిజన తెగల జాబితాలో చేర్చేందుకు సిద్ధపడడం దుర్మార్గమైన చర్య అని తెలుగుదేశం పార్టీ నాయకుడు, గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎం వి వి ఎస్ ప్రసాద్ అన్నారు. చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబుతో కలిసి మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి తండ్రి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో బాక్సైట్ అనుమతులు ఇచ్చారన్నారు. ఆ అనుమతుల జీవో 97ను తెలుగుదేశం పార్టీ కి ఆపాదించి దాన్ని తొలగించి గిరిజనుల పక్షాన నిలుస్తానన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి మాటలు నీటి మూటలు అయ్యాయన్నారు. జీవో నెంబర్ 97ను తొలగించిన వైకాపా ప్రభుత్వం బాక్సైట్ అనుమతులు ఎందుకు రద్దు చేయలేదని వారు ప్రశ్నించారు. ఆ అనుమతులు రద్దు చేయకపోగా, కొయ్యూరు, చింతపల్లి మండలాల సరిహద్దు గొంది పాకల, ఎర్రబొమ్మల ప్రాంతాలలో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు ఇచ్చి ఆ ప్రాంత గిరిజనులను నిర్వాసితులను చేసేందుకు ఈ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేసిందన్నారు. ఈ నిర్ణయం కారణంగా ఆ ప్రాంత విశ్రాంత ఉద్యోగి మనోవేదనకు గురై గుండెపోటుతో మృతి చెందిన సంఘటనలు జరిగాయన్నారు. ప్రస్తుతం బోయ వాల్మీకులు, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చేందుకు శాసనసభ సాక్షిగా తీర్మానం చేయడం, దానికి గిరిజన ఎమ్మెల్యేలు వంత పాడడం గిరిజనులకు నష్టం కలిగించడానికే అని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికారం కోసం గిరిజనులను పావులుగా వాడుకుంటున్న వైకాపా ప్రభుత్వానికి రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఈ ప్రాంతంలో గిరిజనులే తగిన గుణపాఠం చెబుతారని వారు జోస్యం చెప్పారు. ఇప్పటికైనా గిరిజన శాసనసభ్యులు బోయ వాల్మీకులు, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చే తీర్మానాలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి బయటకు రావాలని లేని పక్షంలో వారిని గిరిజన ద్రోహులుగా పరిగణించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జర్నలిస్టులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జర్నలిస్టు నాయకులకు చెప్పారు. మంగళవారం జిల్లా ఏపీయూడబ్ల్యు జే జర్నలిస్ట్ నాయకులు కలెక్టర్ ని కలిసి తమ సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ తమ పరిధిలో ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా ఏర్పడి సంవత్సరకాలం ఆయన సందర్భంగా జిల్లాని అభివృద్ధి పథంలో నడిపించు తున్నందుకు గాను జిల్లా కలెక్టర్ కు జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంల ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దాల రాంబాబు, జిల్లా కార్యదర్శి పెంటకోట జోగినాయుడు, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోయిలాడ చంద్రశేఖర్, మల్ల భాస్కరరావు, కాండ్రేగుల మోహన్ బాబు, రమణాజీ తదితరులు పాల్గొన్నారు.అక్రిడేషన్లు వెంటనే రెన్యువల్ చేయాలని, బస్ పాస్ లను తక్షణమే మంజూరు చేయాలని, అక్రిడేషన్ కమిటీలో యూనియన్స్ కు ప్రాతినిధ్యం కల్పించాలనీ, ప్రతి మండలంలో 100 పత్రికలు అనే నిబంధనలను తొలగించి అక్రిడేషన్ మంజూరు చేయాలని కొత్తగా ఇచ్చిన జీవోలో ఉన్న నిబంధనలను మార్పు చేస్తూ కొత్త జీవోను ఇవ్వాలనీ చాలా కాలంగా పెండింగ్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు.

## విశాఖపట్నం నుండి రాయపూర్ మూడవ లైన్ ఏర్పాటులో భాగముగా ఇళ్ళు కోల్పోయిన బాధితులు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగముగా నేడు పార్వతీపురంలో పురపాలక సంఘం లో కొత్తవలసలో గల సాయిరాం కాలనీలో నూతనంగా అభివృద్ధి చేస్తున్నటువంటి మూడవ లైన్ ఏర్పాటులో ఇళ్ళు కోల్పోయిన 16 మంది బాధితులకు రైల్వే డిపార్ట్మెంట్ వారు రెవిన్యూ డివిజనల్ అధికారి వారి సహకారంతో ఇళ్ళు కోల్పోయిన వారికి తరుపున బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే విధముగా వారికి అండగా నిలుస్తూ సుమారుగా 2 కోట్లకు పైగా నష్టపరిహారంను వారికి ప్రభుత్వం నుండి వచ్చే విధముగా ఛైర్మన్ కృషి చెయ్యడం జరిగింది. అ యొక్క నష్ట పరిహారం పొందినటువంటి వారందరూ ఇంతటి సహకారం అందించిన ఛైర్మన్ కు కృతజ్ఞతగా దుశ్శాలువాతో ఘనముగా సత్కరిస్తూ వారికి ఆ దేవుణ్ణి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరుకున్న విజయాలను సాధించాలని ఆశీర్వదించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కూడా ఎల్లప్పుడూ పేదల సమస్యలపై అహర్నిశలు కృషి చేస్తూ ప్రజా జీవనం కొనసాగించడం జరుగుతుందని అదే స్ఫూర్తితో తన వంతు సహకారాలను అన్ని వేళలా పేదలకు అందించడానికి సిద్ధముగా ఉంటానని తిరిగి వాళ్ళు సొంత గృహాలు నిర్మించుకునేవరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది. వారికి న్యాయం జరుగుతులో సహకరించిన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి రెవిన్యూ రైల్వే అధికారులు ఆర్ డి ఓ ఆర్ అండ్ బి కృతజ్ఞతలు బాధితులు తరుపున తెలియజేస్తున్నాను అధికారులు కు ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పార నాయుడు కాలనీ పెద్దలు కెంగువ గౌరీ శంకర్ రావు , బండి అచ్యుత రావు , బండి మణికంత,మామిడి పార్వతి కాలి పార్వతీ ఇతర బాధితులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రక్తప్రసరణ సక్రమంగా జరగాలంటే..!



ఈ రోజుల్లో రక్త ప్రసరణలో సమస్యలు ఎక్కువ అయ్యాయి. అధిక బరువు, స్మోకింగ్, డయాబెటిస్, రేనాడ్స్ వంటి అనారోగ్యాల కారణంగా.. రక్త ప్రసరణ సక్రమంగా జరగట్లేదు. రక్తప్రసరణ సరిగా లేకపోతే ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. రక్తం ప్రసరణ సరిగ్గా జరగక పోతే.. కండరాల తిమ్మిరి, నొప్పి, జీర్ణ సమస్యలు, చేతులు, కాళ్లలో తిమ్మిరి, చల్లబటం వంటి సమస్యలు ఎదురవుతాయి. దీని కారణంగా గుండె సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. రక్తప్రసరణ సమస్య తీవ్రం అయితే.. మందులతో నయం చేయవచ్చు. శరీరంలో బ్లడ్ సర్క్యులేషన్‌ను మెరుగుపరచడానికి కొన్ని ఆహార పదార్థాలు, జీవనశైలి మార్పులు సహాయపడతాయి. అవేంటో తెలుసుకోవాలంటే..

**ఫ్లేవనాయిడ్స్ రిచ్ ఫుడ్...** ఉల్లిపాయలు, దానిమ్మ వంటి ఫ్లేవనాయిడ్స్ రిచ్ ఫుడ్స్ రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఉల్లిపాయలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ధమనులను విస్తరించి.. రక్తప్రసరణ మెరుగ్గా జరిగేలా తోడ్పడుతుంది. రక్తప్రసరణ సమస్యలతో బాధపడేవారు దానిమ్మ రసం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిలో పాలీఫెనాల్స్, సూక్ష్మపోషకాలు, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి ధమనులలో అడ్డంకిని తొలగిస్తాయి. ధమనులు మృదువుగా ఉంచడానికి, రక్త ప్రవాహాన్ని అదుపులో ఉంచడానికి సహాయపడతాయి. అంతేకాకుండా ధమునులు మందంగా, గట్టిపడకుండా రక్షిస్తుంది.

**నైట్రిక్ ఆక్సైడ్ రిచ్ ఫుడ్స్..** నైట్రిక్ ఆక్సైడ్ రక్తప్రసరణకు సహాయపడుతుంది. ఎర్ర మిరపకాయలు, వెల్లుల్లి, దాల్చినచెక్క, బీట్‌రూట్, ఆకుకూరల్లో నైట్రిక్ ఆక్సైడ్ సమృద్ధిగా ఉంటుంది. పసుపులోని కర్క్యుమిన్ రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.

**విటమిన్ సి..** విటమిన్ సి పుష్కలంగా ఉండే.. కమల, స్వీట్ లెమన్, నిమ్మ రక్తనాళాలను విస్తరించడానికి సహాయపడుతుంది. విటమిన్ సి శరీరంలోని మంటను తగ్గిస్తుంది, రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. ధమనులలో రక్తపోటును, దృఢత్వాన్ని తగ్గించడానికి తోడ్పడుతుంది. మీ డైట్‌లో పుచ్చకాయ ఎక్కువగా తీసుకున్నా.. రక్త ప్రసరణ మెరుగ్గా జరుగుతుంది, దీనిలో లైకోపీన్ రక్త ప్రసరణను మెరుగుపరిచే యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది.

**నట్స్..** బాదం, వాల్‌నట్స్ శరీరంలో మంటను, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. తద్వారా రక్త ప్రవాహం మెరుగుపడుతుంది. వాల్‌నట్స్‌లోని ఎల్-అర్జినైన్ రక్తప్రసరణకు మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

**ఒమేగా -3 కొవ్వు ఫ్యాటీ యాసిడ్స్..** ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ అథెరోస్క్లెరోసిస్‌ను తగ్గిస్తుంది, రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒమేగా -3 కొవ్వు ఫ్యాటీ యాసిడ్స్ గుండె పోటు, స్ట్రోక్ ముప్పును తగ్గిస్తాయి. సాల్మన్, గుమ్మడి, నువ్వులు, పొద్దుతిరుగుడు, అవిసె గింజల్లో ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి.

**టమాటా, బెర్రీస్..** టమాటా, బ్రెర్రీలు యాంజియోటెన్సిన్-కన్వర్టింగ్ ఎంజైమ్‌ను నిరోధిస్తాయి, ఇది హైపర్‌టెన్షన్ తగ్గిస్తుంది, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. టామాటాలో ఉండే కార్డియోవాస్క్యులార్ సమస్యలు రాకుండా రక్షిస్తుంది. దీనిలోని విటమిన్ కె.. రక్తస్రావం, రక్తం గడ్డకట్టడాన్ని అదుపులో ఉంచుతుంది.

# కాల్చిన వెల్లుల్లి తింటే మధుమేహం కంట్రోల్‌లో ఉంటుంది



బెంగుళూరులోని బిమలై హాస్పిటల్ మాజీ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ పాఖీ శర్మ ఈ విషయాన్ని వెల్లడించారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లి తినడం సురక్షితమేనా? అని అడిగారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని ఎంత మోతాదులో తినాలి? వెల్లుల్లి ఎంత ప్రయోజనకరంగా ఉంటుంది? డాక్టర్ చెప్పారు.

ప్రస్తుతం బీపీ, మధుమేహం లేని ఇళ్లు దొరకడం కష్టం. ఎంతలా అంటే ఈ 2 అంటు వ్యాధులు ప్రజలను అతలాకుతలం చేసేస్తున్నాయి. నూటికి 70% మందికి మధుమేహం పెరగడానికి ఆహార శైలి, జీవనశైలిలో వచ్చిన మార్పులే కారణమని చెప్పవచ్చు.

అయితే తగిన జాగ్రత్తలు పాటించి సరైన ఆహారం తీసుకుంటే ఈ మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో వెల్లుల్లి కీలక పాత్ర పోషిస్తుంది. అయితే వెల్లుల్లిని ఎంత తీసుకోవాలి, ఎలా తీసుకోవాలి అనేది ముఖ్యం.

మధుమేహం నయం చేయలేని వ్యాధి. ఈ వ్యాధికి ఇంకా మందు లేదు. కానీ కొన్ని ఆయుర్వేద మరియు ఇంటి నివారణలతో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు.

ఇలాంటి పరిస్థితుల్లో మధుమేహ వ్యాధిగ్రస్తులు తినే ఆహారం విషయంలో మరింత జాగ్రత్త వహించడం మంచిది. వెల్లుల్లిని రెగ్యులర్ గా తింటే షుగర్ అదుపులో ఉంటుందని కొందరు అంటున్నారు. దానికి సంబంధించిన పూర్తి సమాచారం ఈ కథనంలో తెలుసుకుందాం..

వెల్లుల్లిలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. డాక్టర్ పాఖి ప్రకారం, వెల్లుల్లిలో కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్లు మరియు ఖనిజాలు, విటమిన్ బి1, విటమిన్ బి2, విటమిన్ బి3, విటమిన్ బి5, విటమిన్ బి6, విటమిన్ బి9, విటమిన్ సి, కాల్షియం, ఇనుము, మెగ్నీషియం., మాంగనీస్, ఫాస్పరస్, పోషకాలు. ఇందులో పొటాషియం, సోడియం, జింక్ మరియు సెలీనియం కూడా ఉన్నాయి.

వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇందులో జింక్, ఫాస్పరస్, సెలీనియం, కాల్షియం మరియు ఐరన్ వంటి అనేక ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో 'అల్లిసిన్' అనే అద్భుతమైన సల్ఫరస్ సమ్మేళనం ఉంటుంది. వెల్లుల్లి దాని ఘాటైన రుచి మరియు వాసనకు బాధ్యత వహిస్తుంది.

మధుమేహానికి వెల్లుల్లి దివ్యౌషధం - వెల్లుల్లి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మాత్రమే కాకుండా, టైప్ 2 డయాబెటిస్‌ను నివారించడంలో కూడా చురుకైన పాత్ర పోషిస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

వెల్లుల్లిలో జింక్ మరియు సహజ యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. కార్బోహైడ్రేట్లు తక్షణ జీవక్రియను పెంచుతాయి. కార్బోహైడ్రేట్లు నేరుగా రక్తంలో చక్కెర పెరుగుదలకు కారణమవుతాయి మరియు వెల్లుల్లి తినడం దానిని నియంత్రించడంలో సహాయపడుతుంది.

అయినప్పటికీ, అమైనో ఆమ్లం హోమోసిస్టీన్ అనే సమ్మేళనం మధుమేహానికి ప్రమాద కారకం. వెల్లుల్లిని దీర్ఘకాలం తీసుకోవడం వల్ల శరీరంలో ఈ సమ్మేళనం తగ్గుతుంది. కాబట్టి వెల్లుల్లిని జాగ్రత్తగా తినాలని నిపుణులు చెబుతున్నారు.

మధుమేహ రోగులు వెల్లుల్లిని ఎలా ఉపయోగించాలి? రక్తంలో చక్కెరను అదుపులో ఉంచడానికి, మధుమేహ రోగులు ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లిని తినవచ్చు. మరిన్ని ప్రయోజనాల కోసం మీరు కాల్చిన వెల్లుల్లిని కూడా తినవచ్చు. వెల్లుల్లిని వేయించడానికి, పాన్‌లో కొద్దిగా ఆవాల నూనె తీసుకొని వేడి చేయండి. నూనె వేడి అయ్యాక అందులో వెల్లుల్లి రెబ్బలు వేసి బాగా వేయించాలి. దాని రంగు లేత గోధుమరంగులోకి మారడం ప్రారంభించినప్పుడు, దానిలో నల్ల ఉప్పు కలపండి. మీకు కావాలంటే, మీరు మైక్రోవేవ్‌లో వెల్లుల్లిని కూడా కాల్చవచ్చు.

కాల్చిన వెల్లుల్లి తినడం వల్ల అనేక ప్రయోజనాలు కాల్చిన వెల్లుల్లిని కూడా ఖాళీ కడుపుతో తినవచ్చు మరియు తిన్న కొంత సమయం తర్వాత తినవచ్చు. వెల్లుల్లి తినడం వల్ల గ్యాస్, మలబద్ధకం, పొత్తికడుపు నొప్పి మరియు అసిడిటీ వంటి అన్ని కడుపు సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. దీని రోజువారీ తీసుకోవడం కూడా బరువు తగ్గడంలో మీకు చాలా సహాయపడుతుంది.

# వేసవి అలసట దూరం చేసే సూపర్ ఎనర్జీ డ్రింక్స్



వేసవి కాలంలో కాసేపు అలా ఎండలోకి వెళ్లొస్తే ఎనర్జీ మొత్తం పోతుంది. అలసట, నీరసం ఆవహించేస్తాయి. డీహైడ్రేషన్ వల్ల కూడా అలసట, నీరసం, తలనొప్పి లాంటి సమస్యలు తలెత్తుతాయి.

మీరు కూడా ఈ వేసవికాలంలో నీరసంగా మారిపోతే, శక్తి మొత్తం కోల్పోతే ఇంట్లోనే ఈ ఎనర్జీ డ్రింకులు తయారు చేసుకుని తాగండి. ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఈ వేసవికాలంలో ఫుల్ ఎనర్జీతో ఉంటారు.

ఎండాకాలంలో ఆవహించే నీరసాన్ని తరిమికొట్టి, ఎనర్జీగా ఉంచే పానీయాలను ఇంట్లోనే ఎలా తయారు చేసుకోవాలి, వాటితో లాభాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

1. పుచ్చకాయ, తులసి రసం పుచ్చకాయ నుండి గింజలు తొలగించి ఒక గిన్నెలో తీసోవాలి. అందులో తులసీ ఆకులు, పుదీనా ఆకులు, కొద్దిగా నిమ్మరసం వేసి ఆకులన్నీ మెత్తగా మారి పుచ్చకాయ రసంలో కలిసిపోయే వరకు గ్రైండ్ చేసుకుంటే పుచ్చకాయ, తులసి రసం సిద్ధమైనట్లే.

ఈ పానీయం తాగడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు శరీరానికి అందుతాయి. తక్షణ ఎనర్జీ అందిస్తాయి. పుచ్చకాయ, తులసి, పుదీనాలోని పోషకాలు రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. తులసి ఇన్ఫెక్షన్లతో పోరాడటంలో సహాయపడుతుంది.

2. బాదం తాండై కొన్ని పాలను గిన్నెలో తీసుకుని మరిగించాలి. అందులో 2 టేబుల్ స్పూన్ల యాలకుల పొడి, 2 టేబుల్ స్పూన్ల గసగసాలు, 5 నల్ల మిరియాలు, 1 టేబుల్ స్పూన్ వేయించిన సన్ ఫ్లవర్ సీడ్ పౌడర్, కొన్ని ఖర్జూరాలు, కొద్దిగా కుంకుమ పువ్వు వేస పాలు చిక్కబడే వరకు మరిగించుకోవాలి. తర్వాత వడపోసుకుని పిస్తా, బాదంతో గార్నిష్ చేసుకుని తాగొచ్చు.

ఈ పానీయం తాగడం ద్వారా శరీరానికి మెగ్నీషియం సహా ఇతర పోషకాలు అందుతాయి. దీని వల్ల తక్షణ శక్తి వస్తుంది.

3. క్యారెట్, బీట్‌రూట్ క్యారెట్, బీట్ రూట్ లను సన్నగా, పొడవాటి ముక్కలుగా కట్ చేసిన తర్వాత సిరామిక్ జార్ లో వేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మస్లిన్ క్లాత్ లేదా మూతతో కప్పి 3-4 రోజుల పాటు ఎండలో ఉంచాలి. కంజి పుల్లగా మారే వరకు చెక్క చెంచాతో రోజూ కదిలిస్తూ ఉండాలి. ఇది పుల్లగా మారిన తర్వాత తాగడానికి సిద్ధమైనట్లు.

దీని వల్ల జీర్ణవ్యవస్థ బలోపేతం అవుతుంది. రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. కంజిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పానీయం బరువు తగ్గడానికి, చర్మ సంరక్షణకు కూడా ప్రభావవంతంగా ఉంటుంది.

4. తేనె, ఉసిరి పానీయం ముందుగా ఉసిరి కాయలను దంచి గుడ్డలో కట్టి రసాన్ని తీయాలి. ఆ మిశ్రమంలో 3 టేబుల్ స్పూన్ల తేనె వేసుకుని కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఎండాకాలంలో తీసుకుంటే తక్షణ శక్తి వస్తుంది. తేనె ఇష్టం లేని వాళ్లు, ఉసిరికాయల రసాన్ని నీటిలో కలుపుకొని తాగొచ్చు.

తేనె, ఉసిరిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటి వాడకం శరీరానికే కాకుండా చర్మానికి, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. ఉసిరి, తేనెతో చేసిన ఈ ఎనర్జీ డ్రింక్ రోగనిరోధక శక్తికి మాత్రమే కాకుండా, దీర్ఘాయువును ప్రోత్సహిస్తుంది.

# మీ జుట్టు మరియు ముఖం మెరుస్తూ ఉండాలంటే వంటగదిలో మెంతులు చాలు!

ఎలాంటి కెమికల్ ప్రొడక్ట్స్ వాడకుండా మన ఇంటి కిచెన్ లో లభించే మెంతులు మాత్రమే వాడటం ద్వారా మీ ముఖం మరియు జుట్టు నిగనిగలాడేలా ఎలా ఉంచుకోవాలో ఈ పోస్ట్ ద్వారా తెలుసుకోవచ్చు.

నేటి తరంలో స్త్రీ పురుషులు ఇద్దరూ తమను తాము అందంగా ఉంచుకోవడం గురించి ఆలోచిస్తూ కాలం గడుపుతున్నారు. అందం విషయానికి వస్తే, అందమైన ప్రకాశవంతమైన ముఖం మరియు ముదురు మందపాటి పొడవాటి జుట్టు ప్రధాన అంశాన్ని తీసుకుంటుంది.

మన ముఖం అందంగా, మెరిసిపోయేలా, జుట్టు ఆరోగ్యంగా పెరగాలంటే బయటి నుంచి రకరకాల కెమికల్ ప్రొడక్ట్స్ కొని వాడుతూ ఉంటాం. కొందరు వ్యక్తులు తమ చర్మం లేదా జుట్టులో ఎటువంటి మెరుగుదల లేకుండా ఆ రసాయన ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల పెద్దగా ప్రయోజనం లేకుండా బాధపడటం మనం చూశాము.

ఇలాంటి కెమికల్స్ వాడతారేమో అని కంగారు పడకుండా మీ ఇంటి కిచెన్ లో లభించే మెంతులు మాత్రమే వాడటం ద్వారా మీ ముఖం మరియు జుట్టు నిగనిగలాడేలా ఎలా ఉంచుకోవాలో ఈ పోస్ట్ ద్వారా తెలుసుకోవచ్చు.

మెంతులు: మెంతులలో ఉండే ఐరన్ కంటెంట్ నెరసిపోవడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు రాలడాన్ని నియంత్రిస్తుంది. రకరకాల జుట్టు సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని అందిస్తుంది.

చర్మానికి మెంతులు ఎలా ఉపయోగించాలి: ఫేస్ పౌడర్ కోసం: మెంతులను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మిక్సీ జార్ లో వేసి పాలు పోసి గ్రైండ్ చేసి ప్యాక్ చేసి ముఖానికి పట్టించి ఆరిన తర్వాత నీళ్లతో ముఖం కడుక్కోవాలి.

కాలుష్య కారకాలను తొలగిస్తుంది: మెంతులు కలిపిన నీటితో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల చర్మంలోని మలినాలను తొలగిస్తుంది మరియు చర్మం నుండి చర్మానికి తేమను అందిస్తుంది.

మొటిమల కోసం: మెంతులలో ఉండే విటమిన్-సి మొటిమలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. అదనంగా, ఇది ముడతల రూపాన్ని తగ్గిస్తుంది. జుట్టు రాలడాన్ని నియంత్రించే ఐరన్ కూడా ఇందులో ఉంటుంది.

జుట్టు కోసం మెంతులు ఎలా ఉపయోగించాలి: జుట్టు పెరుగుదల కోసం: మెంతులను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం మిక్సీ జార్ లో మెత్తగా రుబ్బి తలకు రాసుకుని కాసేపు నానబెట్టాలి. తలస్నానం చేసిన తర్వాత నీళ్లతో తలస్నానం చేస్తే జుట్టు రాలడాన్ని నియంత్రిస్తుంది, పొడిబారకుండా చేస్తుంది మరియు మృదువైన జుట్టును ఇస్తుంది.



జుట్టు నష్టం కోసం: జుట్టు రాలడాన్ని నివారించడానికి, కొబ్బరి నూనెలో మెంతి నూనెను మరిగించి, ప్రతిరోజూ తలకు రుద్దడం వల్ల జుట్టు రాలడాన్ని నివారించి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

చుండ్రు కోసం: తల దురద, చుండ్రుతో బాధపడేవారు మెంతి గింజలను రాత్రంతా నీళ్లలో నానబెట్టి, మరుసటి రోజు పెరుగుతో మెత్తగా నూరి తలకు పట్టించి 1/2 గంట నానబెట్టి తలకు పట్టించి తలస్నానం చేసి చూడండి. చుండ్రు సమస్య తగ్గుతుంది.

నెరిసిన జుట్టు సమస్యకు: మెంతులను నీళ్లలో నానబెట్టి కరివేపాకుతో కలిపి మెత్తగా నూరి తలకు పట్టించి కొద్దిసేపటి తర్వాత తలస్నానం చేస్తే నెరిసిన జుట్టు తగ్గుతుంది. మృదువైన జుట్టు కోసం: మెంతి గింజలను నీళ్లలో నానబెట్టి, కొబ్బరి పాలు లేదా కొబ్బరి నూనెతో మెత్తగా నూరి తలకు పట్టించి, కాసేపటి తర్వాత తలస్నానం చేస్తే పొడిబారకుండా పోయి జుట్టు మృదువుగా మారుతుంది.

# వేసవిలో ఈ 5 రకాల గ్రీన్ జ్యూస్‌లు తప్పక తాగండి



ఎండాకాలం వచ్చిందంటే దాహం కూడా పెరుగుతుంది. జ్యూస్, మజ్జిగ, ఐస్ క్రీం ఇలా ఎన్నో శీతల పానీయాలు తాగాలని మనసు తహతహలాడుతుంది. అయితే, వేసవిలో కూడా శీతాకాలం, వర్షాకాలం మాదిరిగానే మనం తినే ఆహారం నుంచి వచ్చే వ్యాధులు చాలానే ఉన్నాయి. వేసవిలో గొంతు మాత్రమే కాకుండా, మొత్తం శరీరాన్ని కూడా చల్లగా ఉంచుకోవాలి. అదే సమయంలో ఆరోగ్యంగా కూడా ఉంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇందుకోసం గ్రీన్ జ్యూస్ బెటర్ అని చెబుతున్నారు

**అలోవెరా జ్యూస్..** కలబందలో ఔషధ గుణాలు ఉన్నాయి. దీన్ని తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, సోడియం, ఐరన్, కాల్షియం మొదలైనవి పుష్కలంగా ఉన్నాయి. అనేక శరీర సమస్యలను నయం చేయడంతో పాటు, ఇది చర్మానికి ప్రయోజనకరంగా ఉంటుంది. వేసవిలో దీన్ని తాగడం వల్ల రోజంతా తాజాగా ఉంటుంది.

**చెరకు రసం..** చెరకు రసం వేసవిలో సూపర్ ఎనర్జీ డ్రింక్‌గా చెప్పుకొవచ్చు. శరీరాన్ని రిఫ్రెష్ చేస్తుంది. అలాగే అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఇందులో ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఇతర పోషకాలు ఉంటాయి. ఈ గ్రీన్ జ్యూస్ డీహైడ్రేషన్ నుండి కాపాడుతుంది. అంతే కాకుండా జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**పొట్లకాయ రసం..** ఆరోగ్యానికి పొట్లకాయ కూడా అద్భుతంగా పని చేస్తుంది. ఇందులో విటమిన్ సి, ఫాస్పరస్, ఐరన్ వంటి మూలకాలు ఉంటాయి. రోజూ ఆహారంలో ఒక గ్లాస్ పొట్లకాయ రసం తాగడం వల్ల అనేక అనారోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు.

**కాకరకాయ రసం..** కాకరకాయ రసం చేదుగా ఉన్నప్పటికీ.. ఆరోగ్యానికి అది చేసే మేలు అమోఘం అని చెప్పాలి. డయాబెటిక్ పేషెంట్లకు కాకరకాయ రసం దివ్యౌషధం. దీనిని తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి.

**పాలకూర జ్యూస్..** వేసవిలో ఆకు కూరలు తినడం చాలా మంచిది. మీ ఆహారంలో పాలకూరను చేర్చుకోవడం ఉత్తమం. అలాగే పాలకూర జ్యూస్ తాగడం వల్ల ప్రయోజనం ఉంటుంది. శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది.

# అందుకే ఉసిరి తినాలని చెప్పేది



ఉసిరికాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిలో విటమిన్లు, ప్రొటీన్లు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అదే సమయంలో ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీని కారణంగా రోగనిరోధక శక్తి కూడా బలంగా మారుతుంది. అయితే, వగరుగా ఉంటే.. ఉసిరి చాలా మంది పక్కనపెడుతుంటారు. అలాంటి వారు ఉసిరి ప్రయోజనాలు తెలిస్తే షాకవుతారు. ఉసిరిని ఎందుకు తినాలి.. దాని ప్రయోజనాలు ఏంటీ..? శరీరానికి ఎలా ఉపయోగపడుతుంది.

**ఉసిరికాయ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..**

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి, విటమిన్ బి పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి పని చేస్తుంది. దీని కోసం, ప్రతిరోజూ ఒక ఉసిరి లేదా ఉసిరికాయ మురబ్బా.. లేదా దాని రసం తీసుకోవడం మంచిది.

చర్మానికి మేలు చేస్తుంది: ఉసిరిలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి మీరు దీనిని తీసుకుంటే, రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. మొటిమల సమస్య ఉన్నా, లేదా మీ చర్మం టాన్‌గా ఉంటే ఇప్పటి నుంచే ఉసిరికాయను తీసుకోవడం ప్రారంభించాలి. ఇలా చేయడం వల్ల మీరు చాలా ప్రయోజనం పొందుతారు.

బరువు తగ్గుతుంది: ఉసిరి రసం బరువు తగ్గడానికి చాలా మంచిదని భావిస్తారు. అందువల్ల, మీరు కూడా మీ బరువును తగ్గించుకోవాలనుకుంటే ఉసిరిని తప్పనిసరిగా తినాలి. లేకపోతే.. ఉసిరి రసాన్ని తీసుకోవాలి. ఉసిరికాయ రసం తీసుకోవడం ద్వారా మీరు ఒక వారంలో ప్రభావం కనిపిస్తుంది.

కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది: ఉసిరికాయను రోజూ తీసుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. ఇది క్రమంగా మధుమేహం సమస్యను కూడా తొలగిస్తుంది. అందువల్ల, మీరు కొలెస్ట్రాల్ సమస్యతో కూడా ఇబ్బంది పడుతుంటే రోజూ ఉసిరికాయను తినాలి.

# బహిరంగ వేలంపాట వాయిదా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, జోన్-4, సూర్యాభాగ్ నందు ఈ దిగువ తెలిపిన ఎవిఎన్ కాలేజి షాపు రూములు (స్థానిక ఎస్.ఎల్.ఎఫ్. (గ్రూప్స్) ఇచ్చిన తేది నుండి 3 సంవత్సరంల కాలమునకు లీజు ఇచ్చుటకు గాను తేదీ.04-04-2023న ఉదయం 11.00 గంటల నుండి జోన్-4 కార్యాలయంలోని 4వ అంతస్తులోని మీటింగ్ హాలు నందు బహిరంగ వేలం నిర్వహించడమైనది. కానీ ఈ వేలంపాట నందు ఎవరు వేలంపాట పాడుటకు ఆసక్తి చూపనందున ఈ యొక్క బహిరంగ వేలంపాటను తేది.10-04-2023న ఉదయం 11 గంటలకు వాయిదా వేయడం జరిగినది. కావున ఈ వేలంపాటలో ఆసక్తి ఉన్నవారు బహిరంగ వేలంపాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనదని జోన్-4 జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

పూర్తి వివరముల గూర్చి కార్యాలయపు పనివేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పర్యవేక్షకుని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

# నాటక, సినీ రంగ ప్రముఖులు చాట్ల శ్రీరాములు జయంతి. (డిసెంబర్ 5)



చాట్ల శ్రీరాములు తెలుగు నాటకరంగ నిపుణుడు, సినిమా నటుడు.

శ్రీరాములు గడ్డి అచ్చయ్య, అచ్చమ్మ దంపతులకు 1931 డిసెంబరు 5 తేదీన బెజవాడలో జన్మించారు. పన్నెండు సంవత్సరాల వయసులో విజయవాడలో దేశిరాజు రామారావు దర్శకత్వంలో ప్రదర్శించిన 'మేవాడు పతనం' అనే హిందీ నాటకంలో ఓ బాలుని పాత్ర ద్వారా రంగస్థల ప్రవేశం చేశారు . బి.కాం. చదువుతున్న రోజుల్లో నటుడు కావాలన్న కాంక్ష, నాటకం పట్ల ఉత్సాహాన్ని పెంచుకొన్నారు . చివరి సంవత్సరంలో ఉన్నప్పుడు విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు నిర్వహించే అభ్యుదయ నాటక ఉత్సవాల్లో ఎస్.ఆర్.ఆర్. కళాశాల పక్షాన 'మాస్టర్జీ' నాటకాన్ని ప్రదర్శించారు. అందులో శ్రీరాములు ఉత్తమ నటుడిగా బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు .

13 సంవత్సరాల వయసులో తన మేనమామ కుమార్తె ఆదిలక్ష్మితో 1944, ఏప్రిల్ 16న వివాహం జరిగింది.ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు.

గొల్లపూడి మారుతీరావు వ్రాసిన 'లావాలో ఎర్ర గులాబీ' నాటకాన్ని చాట్ల దర్శకత్వం బంగారానికి తావి అబ్బడం లాంటిదని ఎందరో విమర్శకులు ప్రశంసించారు.

చాట్ల. ఆనాటి ప్రముఖ నటుడు కె. వెంకటేశ్వరరావుతో కలిసి 'కాళరాత్రి' అనే నాటకానికి దర్శకత్వం వహించాడు. కొర్రపాటి గంగాధరరావు రచించిన 'విషకుంభాలు', 'డిటెక్టివ్', 'భవబంధాలు', 'తెలుగు కోసం' మొదలైన నాటకాల్లో ప్రధాన పాత్రలు పోషించారు .

ఆంధ్ర నాటక కళా పరిషత్తు నుండి రెండు సార్లు ఉత్తమ నటుడి అవార్డు పొందారు.

1954 ప్రాంతంలో రస సమాఖ్య ప్రదర్శించిన 'దొంగవీరుడు', 'మాస్టర్జీ' మొదలైన నాటకాలకు పన్నెండు బహుమతులు అందుకున్నారు

ఈయన ఆంగ్లంలో ఎం.ఎ. లిటరేచర్, బ్రిటీష్ డ్రామా లీగ్ నుండి నటన దర్శకత్వంలో సర్టిఫికెట్ పొందారు .1956లో భారతీయ రైల్వే శాఖలో టిక్కెట్ కలెక్టర్‌గా ఉద్యోగ ప్రస్థానం మొదలైంది. పబ్లిక్ ఎడ్రసింగ్ సిస్టములో బొంబాయి ఆకాశవాణిలో శిక్షణ పొందారు. చాట్ల 1976లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వైస్ ఛాన్సలర్ ఎం.ఆర్. అప్పారావు కోరికపై స్టేజీ డైరెక్టర్ ఉద్యోగంలోకి ప్రవేశించారు . నాటకరంగంలో ఎన్నో ప్రయోగాలకు అదే నాంది అయింది. మధు ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌కు ప్రధానాచార్యుడుగానూ, వివిధ కళాసంస్థల్లో సభ్యుడుగానూ వ్యవహరించారు . దాదాపు వందకు పైగా నాటకాలలో నటించి, దర్శకత్వం వహించారు . చాట్ల నటించిన నాటకాలలో 'మరో మొహంజోదారో' చాలా ప్రసిద్ధి చెందింది. తెలుగు చలన చిత్ర పరిశ్రమలోని వెంకటేశ్, నాగార్జున, రామ్ లాంటి అనేక మంది నటీనటులకు నటనలో శిక్షణ ఇచ్చారు .

ఆధునిక తెలుగు నాటకరంగ చరిత్రలో కృత్తివెంటి నాగేశ్వరరావు, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, బళ్ళారి రాఘవ, అబ్బూరి రామకృష్ణ రావు, డాక్టర్ గరికపాటి రాజారావు, ఎ.ఆర్. కృష్ణ, కె. వెంకటేశ్వర రావు వంటి హేమాహేమీల జాబితాలో చాట్ల శ్రీరాములు పేరు కూడా కలిసిందంటే ఆయన నటనలో, దర్శకత్వంలో చేసిన అజరామరమైన కృషి, మేధస్సు రంగస్థలానికి నిలువెత్తు దర్పణం. దర్శకత్వంలో ఆయన చాలా ప్రయోగాలు చేశారు .

అనేక విశ్వవిద్యాలయాలు తమ రంగస్థల శాఖకు అధిపతిగా నియమించాయి. ఉమ్మడి రాష్ట్రంలోని తెలుగు విశ్వవిద్యాలయం, ఆంధ్రా విశ్వవిద్యాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయం వంటి కళాశాలలో సుమారు 26 సంవత్సరాలపాటు నాటకరంగ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించారు. లండన్ లోని బ్రిటీష్ డ్రామా లీగ్ లో 1970లో నాటక ప్రయోక్తగా, ఆచార్యునిగా శిక్షణ పొందారు.

ఆయనను తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ బిరుదుతో సత్కరించింది.

ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం: ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు చాట్ల శ్రీరాములును 2009 సంవత్సరానికి గానూ ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఖమ్మంలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ నంది నాటకోత్సవాల ముగింపు సందర్భంగా ఈ అవార్డును ఆయనకు రాష్ట్ర సమాచార, సినిమాటోగ్రఫీ మంత్రి డాక్టర్ గీతారెడ్డి అందజేశారు. ప్రభుత్వ సత్కారంతో పాటు ప్రత్యేక జ్ఞాపిక, రూ.లక్ష నగదు అందజేశారు.

2003లో తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డు అందుకున్నారు . శ్రీరాములు 2015, డిసెంబర్ 18 న మృతి చెందారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**


**దక్షిణ మధ్య రైల్వే**
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్సైట్: www.scr.indianrailways.gov.in వద్ద కూడా చూడవచ్చును.

**బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం. డిఆర్ఎం/ పనులు/బిజెడ్ఎ/08/2023 తేది. 31.03.2023** PUB/0335

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనులకు ఎదురుగా సూచించబడిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

వ.నెం.:- 1, టెండరు నెం.:- ఇ-04-నార్త్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- విజయవాడ డివిజన్ : అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద డిఇఎన్/నార్త్/బిజెడ్ఎ పరిధిలో ఎకెపి, వైజిఎల్ఎం, తుని, సిసిటి, ఎస్ఎల్‌కె, ఎపిటి, & ఎన్‌డిడి (7 స్టేషన్ల వద్ద సిపిసి షెల్టర్ల ఏర్పాటు. పూర్తి చేయు కాలము:- 9 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ:- రూ. 18,78,24,666/- ధరావత్తు:- రూ. 10,89,100/- మూసివేయు తేది : 17.04.2023

వ.నెం.:- 2, టెండరు నెం.:- ఇ-05-నార్త్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- SW-I : ఎబిఎస్ పథకం క్రింద తుని, యలమంచిలి & అనకాపల్లి రైల్వేస్టేషన్ల వద్ద పురుషులకు, మహిళలకు, దివ్యాంగులకు (13.0X14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (10X10=100 చ.మీ) ప్రీమియం మాడ్యులార్ టాయిలెట్లు విడివిడిగా నిర్మాణము. SW-II : ఎబిఎస్ పథకం క్రింద నిడదవోలు, సామర్లకోట, కాకినాడ టౌన్ & అనకాపల్లి రైల్వేస్టేషన్ల వద్ద పురుషులకు, మహిళలకు, దివ్యాంగులకు (13.0X14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (20X10=200 చ.మీ) ప్రీమియం మాడ్యులార్ టాయిలెట్లు విడివిడిగా నిర్మాణము. SW-III : విజయవాడ డివిజన్:- అమృత్ భారత్ పథకం క్రింద సిసిటి, ఎస్ఎల్‌కె, ఎపిటి, ఎకెపి, వైజిఎల్ఎం, తుని మరియు ఎన్‌డిడి (7 స్టేషన్ల వద్ద) డిఇఎన్/నార్త్/బిజెడ్ఎ పరిధిలో ప్లాట్‌ఫారములు పొడిగించుట మరియు ప్లాట్‌ఫారముల ఉపరితలమునకు అభివృద్ధి పనులు. పూర్తి చేయు కాలము:- 9 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ:- రూ. 36,63,12,257/- ధరావత్తు:- రూ. 19,81,600/- మూసివేయు తేది : 17.04.2023

వ.నెం.:- 3, టెండరు నెం.:- ఇ-05-సెంట్రల్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- SW-I : ఎబిఎస్ పథకం క్రింద బాపట్ల రైల్వేస్టేషన్ వద్ద పురుషులకు, మహిళలకు, దివ్యాంగులకు (13.0X14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (10X10=100 చ.మీ) ప్రీమియం మాడ్యులార్ టాయిలెట్లు విడివిడిగా నిర్మాణము. SW-II : ఎబిఎస్ పథకం క్రింద చీరాల, తెనాలి మరియు ఏలూరు రైల్వేస్టేషన్ల వద్ద పురుషులకు, మహిళలకు, దివ్యాంగులకు (13.0X14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (20X10=200 చ.మీ) ప్రీమియం మాడ్యులార్ టాయిలెట్లు విడివిడిగా నిర్మాణము. SW-III : విజయవాడ డివిజన్:- అమృత్ భారత్ పథకం క్రింద ఏలూరు, చీరాల, బాపట్ల మరియు తెనాలి రైల్వేస్టేషన్ల వద్ద డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఎ పరిధిలో ప్లాట్‌ఫారముల ఉపరితలమునకు అభివృద్ధి పనులు చేయుట. పూర్తి చేయు కాలము:- 9 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ:- రూ. 21,42,60,978/- ధరావత్తు:- రూ. 12,21,300/- మూసివేయు తేది : 17.04.2023

వ.నెం.:- 4, టెండరు నెం.:- ఇ-06-సెంట్రల్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- విజయవాడ డివిజన్ -డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఎ పరిధిలో ఎబిఎస్ పథకం క్రింద ఏలూరు, చీరాల, బాపట్ల మరియు తెనాలి (4 స్టేషన్లు) వద్ద సిపిసి షెల్టర్లు ఏర్పాటు చేయుట. పూర్తి చేయు కాలము:- 9 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ:- రూ. 10,31,10,603/- ధరావత్తు:- రూ. 6,65,600/- మూసివేయు తేది : 17.04.2023

వ.నెం.:- 5, టెండరు నెం.:- ఇ-08-సౌత్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- SW-I : ఎబిఎస్ పథకం క్రింద సింగరాయ కొండ రైల్వేస్టేషన్ వద్ద పురుషులకు, మహిళలకు, దివ్యాంగులకు (13.0X14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (10X10=100 చ.మీ) ప్రీమియం మాడ్యులార్ టాయిలెట్లు విడివిడిగా నిర్మాణము. SW-II : సీనియర్ డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ పరిధిలో ఎబిఎస్ పథకం క్రింద ఒంగోలు రైల్వేస్టేషన్ వద్ద పురుషులకు, మహిళలకు, దివ్యాంగులకు (13.0X14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (20X10=200 చ.మీ) ప్రీమియం మాడ్యులార్ టాయిలెట్లు విడివిడిగా నిర్మాణము. పూర్తి చేయు కాలము:- 9 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ:- రూ. 3,16,20,561/- ధరావత్తు:- రూ. 3,08,100/- మూసివేయు తేది : 17.04.2023

వ.నెం.:- 6, టెండరు నెం.:- ఇ-09-సౌత్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- విజయవాడ డివిజన్ సీనియర్ డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ పరిధిలో ఎస్‌కెఎం & ఓజిఎల్ (2 స్టేషన్లు) వద్ద అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద సిపిసి షెల్టర్లు ఏర్పాటు చేయుట. పూర్తి చేయు కాలము:- 9 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ:- రూ. 6,40,46,353/- ధరావత్తు:- రూ. 4,70,200/- మూసివేయు తేది : 17.04.2023

వ.నెం.:- 7, టెండరు నెం.:- ఇ-10-సౌత్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- విజయవాడ డివిజన్ - సీనియర్ డిఇఎన్/సౌత్/ బిజెడ్ఎ పరిధిలో ఎబిఎస్ పథకం క్రింద ఎస్‌కెఎం & ఓజిఎల్ (2 స్టేషన్లు) వద్ద ప్లాట్‌ఫారం ఉపరితలమునకు అభివృద్ధి పనులు. పూర్తి చేయు కాలము:- 9 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ:- రూ. 8,32,03,829/- ధరావత్తు:- రూ. 5,66,000/- మూసివేయు తేది : 17.04.2023

వ.నెం.:- 8, టెండరు నెం.:- ఇ-16-ఈస్ట్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- SW-I : ఎబిఎస్ పథకం క్రింద రాయనపాడు రైల్వేస్టేషన్ వద్ద పురుషులకు, మహిళలకు, దివ్యాంగులకు (13.0X14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (10X10=100 చ.మీ) ప్రీమియం మాడ్యులార్ టాయిలెట్లు విడివిడిగా నిర్మాణము. SW-II : ఎబిఎస్ పథకం క్రింద భీమవరం టౌన్ రైల్వేస్టేషన్ వద్ద పురుషులకు, మహిళలకు, దివ్యాంగులకు (13.0X14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (20X10=200 చ.మీ) ప్రీమియం మాడ్యులార్ టాయిలెట్లు విడివిడిగా నిర్మాణము. SW-III : విజయవాడ డివిజన్: డిఇఎన్/ఈస్ట్/బిజెడ్ఎ పరిధిలో అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద ఆర్‌వైపి మరియు బివిఆర్‌టి (2 స్టేషన్లు) వద్ద ప్లాట్‌ఫారం పొడిగింపు మరియు వెడల్పు చేయుట మరియు ఆర్‌వైపి (పిఎఫ్-1 వద్ద ప్లాట్‌ఫారం ఉపరితలమునకు అభివృద్ధి పనులు పూర్తి చేయు కాలము:- 9 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ:- రూ. 14,85,18,351/- ధరావత్తు:- రూ. 8,92,600/- మూసివేయు తేది : 17.04.2023

వ.నెం.:- 9, టెండరు నెం.:- ఇ-17-ఈస్ట్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- విజయవాడ డివిజన్- డిఇఎన్/ఈస్ట్/బిజెడ్ఎ పరిధిలో ఎబిఎస్ పథకం క్రింద బివిఆర్‌టి మరియు ఆర్‌వైపి (2 స్టేషన్లు) వద్ద సిపిసి షెల్టర్లు ఏర్పాటు చేయుట. పూర్తి చేయు కాలము:- 9 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ:- రూ. 5,04,19,771/- ధరావత్తు:- రూ. 4,02,100/- మూసివేయు తేది : 17.04.2023

వ.నెం.:- 10, టెండరు నెం.:- ఇ-15-ఈస్ట్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- విజయవాడ డివిజన్: విజయవాడ- భీమవరం- నిడదవోలు సెక్షన్- మండపల్లి మరియు అత్తిలి స్టేషన్ల వద్ద ఎర్త్ వర్క్ సహితంగా పెక్యూఆర్ఎస్ డిపో అభివృద్ధి చేయుట. పూర్తి చేయు కాలము:- 4 (నాలుగు) నెలలు, టెండరు విలువ:- రూ. 2,22,21,418/- ధరావత్తు:- రూ. 2,61,100/- మూసివేయు తేది : 12.04.2023, ముగింపు సమయం: - 15.00 గం.లు

వ.నెం.:- 11, టెండరు నెం.:- ఇ-07-బ్రిడ్జెస్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- డిఇఎన్/బ్రిడ్జెస్/బిజెడ్ఎ పరిధిలో బిఆర్ నెం. 608 అప్ / డౌన్ 606 అప్ / డౌన్ , 3 ఈస్ట్, 3 వెస్ట్, 3 వెస్ట్ న్యూ లింక్ 608 అప్ / డౌన్‌పై సైడ్ వాక్ వే ప్రతిపాదిత బలపరచు పని. పూర్తి చేయు కాలము:- 14 (పద్నాలుగు) నెలలు, టెండరు విలువ:- రూ. 7,11,26,975/- ధరావత్తు:- రూ. 5,05,600/- మూసివేయు తేది : 21.04.2023, ముగింపు సమయం: - 15.00 గం.లు

వ.నెం.:- 12, టెండరు నెం.:- ఇ-08-బ్రిడ్జెస్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- విజయవాడ డివిజన్:- బిఆర్ నెం. 355ఎ ఎస్ఎల్ఆర్ & ఎన్ఎల్ఎస్ స్టేషన్ల నడుమ బెడ్ ప్లేట్లను ఫండ్స్ మరియు ఆర్‌ఐఎస్ఎల్‌తో రీప్లేస్ చేయుచూ కర్వ్ నెంబరు 24కు రీ ఎలైన్‌మెంట్‌తో సహా సూపర్ ఎలివేషన్ చేయుట. పూర్తి చేయు కాలము:- 3 (మూడు) నెలలు, టెండరు విలువ:- రూ. 21,03,211/- ధరావత్తు:- రూ. 42,100/- మూసివేయు తేది : 24.04.2023, ముగింపు సమయం: - 15.00 గం.లు

1) వెళ్ళాహిక టెండరుదారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజ వరకు ఏదైనా సవరణలు/ మార్పులు చేయబడినవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా సూచించడమైనది

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ

**ఈ-టెండరు నెం**
**డివైసిఇఇ-జిఎస్-బిజెడ్-05-2023 తేది.03.04.2023 (ireps.gov.in ద్వారా) ఆహ్వానిస్తూ టెండరు ప్రకటన.** PUB/0336

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, గతిశక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు భారత రాష్ట్రపతి తరపున దిగువ తెలిపిన పనుల కొరకు ఓపెన్ టెండర్/సింగిల్ ప్యాకెట్ సిస్టం ఆఫ్ టెండరింగ్ ద్వారా ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వ.నెం.:- 1, టెండరు నెం.:- డివైసిఇఇ-జిఎస్-బిజెడ్ఎ-05-2023 తేది. 03.04.2023 పని వివరణ:- పని పేరు:- బిజెడ్ఎ డివిజన్- 1. అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద జిఎల్ఎ, టిఇఎల్, ఎంటిఎం, ఎన్ఎస్, టిడిడి & జిడివి రైల్వేస్టేషన్ల వద్ద పురుషులు, మహిళలు, దివ్యాంగులకు మరియు వెయిటింగ్ హాల్స్ వద్ద మాడ్యులార్ టాయిలెట్లకు విడివిడిగా విద్యుత్ ఏర్పాట్లు. 2. అమృత్ భారత్ (ఎంటిఎం, జిడివి, ఎన్ఎస్, టిఇఎల్, టిడిడి మరియు జిఎల్ఎ స్టేషన్లు) వద్ద టాయిలెట్లకు మరియు వేచి ఉండు ప్రాంగణములకు విద్యుత్ ఏర్పాట్లు. 3. (ఎంటిఎం, జిడివి, ఎన్ఎస్, టిఇఎల్, టిడిడి మరియు జిఎల్ఎ స్టేషన్లు) వద్ద లిఫ్ట్ ఏర్పాట్లకు విద్యుత్ సరఫరా ఏర్పాట్లు. టెండరు విలువ:- (రూ.) 30800971.56, ధరావత్తు:- (రూ.):- 304000/- పూర్తి చేయు కాలము:- 270 రోజులు, టెండరు డాక్యుమెంట్ ఫారం (రూ.):- లేదు మూసివేయు తేది మరియు సమయం : 24.04.2023 15.00గం.లు

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరములకు మా వెబ్సైట్ http://ireps.gov.in లాగిన్ అవ్వండి.

1. ధరావత్తు మరియు టెండరు ఫారం వెల నిమిత్తం జరుపు చెల్లింపులు నెట్ బ్యాంకింగ్/ పేమెంట్ గేట్ వే వంటి ఐఆర్ఈపిఎస్ వెబ్సైట్‌లో కల్పించబడిన ఆన్‌లైన్ సౌకర్యముల ద్వారా మాత్రమే జరుపవలెను.

2. టెండరుదారులు టెండరు ముగించు తేదీకి 15 రోజుల ముందు నుండి ఆన్‌లైన్ ద్వారా తమ బిడ్లను ముందుగానే సమర్పించవచ్చును.

3. పై ప్రకటనకు సంబంధించి ఏదైనా సవరణలు (ఆన్‌లైన్ ద్వారా జారీ చేయబడినవి మాత్రమే) కలవేమో తెలుసుకొనుట కొరకు టెండరు ముగించు కాలపరిమితి తేదీకి ముందు రోజు వరకు వెబ్సైట్ గమనించవలెను.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, గతి శక్తి, విజయవాడ
A0462

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


# 11న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు పర్యటన

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలలో 11వ తేదిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి.కాంతరావు క్షేత్ర స్థాయి పర్యటన ఉంటుందని సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో సంబంధిత అధికారులతో ఉదయం 10.30 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సమీక్షా సమావేశానికి హాజరు అవుతారని ఆయన పేర్కొన్నారు.

# ఆ 'బ్యాంక్‌లో శ్రీరామ నామాలే డిపాజిట్లు' .. ఆ చెట్టుతో చేసిన పెన్నుతో రామనామాలు రాయాలట .. రాముడి బ్యాంకు పూర్తి విశేషాలు

శ్రీరామ నామాల డిపాజిట్లుగా జమ చేసుకునే బ్యాంకు.

బ్యాంకులు అంటే డబ్బులు దాచుకుంటాం. వాటిని తీసి వాడుకుంటుంటాం. నగదు డిపాజిట్లు చేస్తుంటాం. ఇలా నగదు లావాదేవీలు బ్యాంకుల్లో జరుగుతుంటాయి. కానీ ఉత్తరప్రదేశ్ లోని వారణాశిలోని ఓ బ్యాంకుకు డబ్బులతో పనిలేదు. ఆధ్యాత్మికతతోనే సంబంధం. ఆధ్యాత్మిక బ్యాంకుగా పేరొందిన ఆ బ్యాంకులో 'శ్రీరామ నామాలను'డిపాజిట్లుగా జమ చేసుకుంటారు. రామ నామాలు రాసి వాటిని ఏ దేవాలయంలోనే సమర్పిస్తారు భక్తులు. కానీ వారణాశిలో ఉన్న "రామ్ రమాపతి బ్యాంక్"మాత్రం పూర్తి ఆధ్యాత్మికత వెల్లివిరిసే బ్యాంకు..అసలు ఇటువంటి ఓ బ్యాంకు ఉందని చాలామందికి బహుశా తెలియకపోవచ్చు. వారణాశి వెళ్లినవారికి కూడా తెలిసి ఉండదు.

శ్రీరాముడి పేరుతో ఏర్పాటై.. రామ నామాలను డిపాజిట్లుగా తీసుకునే బ్యాంకు గురించి మీకు తెలుసా? అని అడిగితే చాలామంది తెలియదనే చెబుతారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న ఆధ్మాత్మికత బ్యాంకు "రామ్ రమాపతి బ్యాంక్" గురించి వివరాలు..విశేషాలు గురించి చెప్పాలంటే అన్నీ ఇన్నీ కావు..ఇక్కడ శ్రీరామ నామాలను డిపాజిట్లుగా తీసుకోవటమే కాదు..ఈ బ్యాంకులో రామ నామాలను డిపాజిట్ చేయాలంటే ఆ రామ నామాలు మన ఇష్టానుసారంగా రాయటానికి వీల్లేదు. బ్యాంకు వారు సూచించిన అన్ని నిబంధనలు పాటించాలి. భక్తిశ్రద్ధలతో రాయాలి. అంతేకాదు రామనామాలు రాయటానికి బ్యాంకు వారే ఓ ప్రత్యేక పెన్నుని కూడా ఇస్తారు. ఆ పెన్ను ఓ ప్రత్యేకమైన చెట్టుతో తయారు చేసిన పెన్ను..అలా రామనామాలు రాయటం..ఈ బ్యాంకు విశేషాలు తెలుసుకుని తీరాల్సిందేనంటారు భక్తులు..అవేంటో తెలుసుకుందాం..

వారణాసిలో ఉన్న ఈ "రామ్ రమాపతి బ్యాంక్"లో ఇప్పటికే 1,942.34 కోట్ల రామ నామాలు ఉన్నాయంటే ఈ బ్యాంకుకు ఉన్న ప్రత్యేకత ఏంటో ఊహించుకోవచ్చు. త్రిపుర భైరవి ప్రాంతంలోని మీర్‌ఘాట్‌లో "రామ్ రమాపతి బ్యాంక్" ఉంది. ఈ బ్యాంకుని మెహ్రొత్రా కుటుంబం గత 96 ఏళ్లుగా నిర్వహిస్తోంది. ఈ బ్యాంకు మేనేజర్ గా ఆ కుటుంబానికి చెందిన సుమిత్ మెహ్రొత్రా ఉన్నారు. శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఎంతోమంది భక్తులు ఈ బ్యాంకుకు వచ్చి ఎకౌంట్స్ ఓపెన్ చేస్తారు. బ్యాంకు నిబంధనల ప్రకారం రామనామాలు రాసి డిపాజిట్ చేస్తుంటారు. "రామ్ రమాపతి బ్యాంక్" ఇతర బ్యాంకుల వలె కాదని ఇక్కడ ఎటువంటి నగదు,నగల లావాదేవీలు ఉండవని మేనేజర్ సుమిత్ మెహ్రొత్రా తెలిపారు. ఈ బ్యాంకులో దివంగత ప్రధాని లాలా బహదూర్ శాస్త్రి తల్లి డిపాజిట్ తీసుకున్నారని తెలిపారు. అలాగే బాలివుడ్ నటుడు శత్రుఘ్న సిన్హా కుటుంబ సభ్యులు కూడా ఈ బ్యాంకు నుంచి డిపాజిట్లు తీసుకున్నారని తెలిపారు.

ఈ బ్యాంకులో రాముడి పేరుతో రుణం కూడా ఇస్తారు. ఆ రుణం 8 నెలల 10రోజుల్లోగా తిరిగి చెల్లించారు. ఇక్కడ రుణం అంటే ఎకౌంట్ ఓపెన్ చేసి రామ నామాలను చెల్లించాలన్నమాట. ఈ "ఆధ్మాత్మిక బ్యాంక్" గురించి మేనేజర్ మెహ్రొత్రా వంశస్థుడు అయిన సుమిత్ మెహ్రొత్ వివరిస్తూ.. ఈ "రామ్ రమాపతి బ్యాంక్" 1926లో మా తాతకు తాతైన దాస్ చన్నూలాల్ ప్రారంభిచారని..ఇది డబ్బులతో పని లేని ఆధ్యాత్మిక బ్యాంకు" అని తెలిపారు. ఇక్కడ ఖాతాలు ప్రారంభించేవారికి "కిల్విష్ చెట్టు" నుంచి తయారుచేసిన కలం, అంటే చెక్క పెన్ను ఇస్తారు. దాంతోనే రామ నామం రాయడానికి బ్యాంకు వారు ఇచ్చిన కాగితంపై రాయాలి. అదీకూడా బ్రహ్మ ముహూర్తంలో అంటే.. ఉదయం నాలుగు గంటల నుంచి 7 గంటల వరకు మాత్రమే 'రామ నామాలు'రాయాలి. ఎర్రటి ఇంకును బ్యాంకువారే ఇస్తారు. దాంతోనే రాయాలి. రామనామాల పూర్తి చేసే ప్రక్రియ 8నెలల 10 రోజుల్లో పూర్తి చేసి బ్యాంకుకు అందజేయాలి. ఒక్కొక్కరు లక్షా 25 వేల రామ నామాలు రాసి మళ్లీ ఈ బ్యాంకులో జమ చేయాలి. అవి సదరు వ్యక్తి ఖాతాలో జయ చేయబడతాయి.

దీని కోసం ఖాతాదారులకు 250 రోజుల సమయం ఇస్తాం. రామ నామాలు రాస్తున్న సమయంలో నిబంధనలు పాటించారు. ఉల్లి, వెల్లుల్లి వేసిన ఆహారంతోపాటు బయట తయారు చేసిన ఎటువంటి ఆహారం తినకూడదనే నియమం ఉంది. మాంసాహారం అస్సులు ముట్టుకూడదు. ఇలా నియమ నిబంధనలు పాటించి రామనామం రుణం తీర్చుకుంటే భక్తులు కోరిన కోరికలు నెరవేరతాయని భక్తుల నమ్మతారు. ఈ బ్యాంకకు భారతీయులే కాక కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, జపాన్ దేశాల నుంచి కూడా వచ్చి ఖాతాలు తెరుస్తున్నారు.

"రామ్ రమాపతి బ్యాంక్" గురించి మీరాదేవి అనే భక్తులు మాట్లాడుతూ..మా అమ్మ ఈ బ్యాంకులో అప్పు తీసుకుని రామ నామాలు రాసి జమచేస్తే నేను పుట్టానని అమ్మ చెప్పేది. అలా నేను కూడా ఇక్కడ అకౌంట్ ఓపెన్ చేసి అప్పు తీసుకుని పూర్తి చేశా..రాముడు నాకు చాలా ఇచ్చాడని అని తెలిపారు. నేను నాలుగు సార్లు పూర్తి చేశా..నా కోరికలు అన్నీ తీరాయి అని తెలిపారు. నేను మళ్లీ మళ్లీ రామనామాలు రాయాలనుకుంటున్నానని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితం




**పార్వతీపురం /కొమరాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణిలు ప్రసవం సురక్షితమని జిల్లా వైద్యాధికారి డా. బగాది జగన్నాథ రావు అన్నారు. గర్భిణిలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఆపరేషన్ చేయించుకోవాలి, దీనిపై ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. మంగళవారం కొమరాడ, కె ఆర్ బి పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగిన ఆశా డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డా. బి. జగన్నాథ రావు మాట్లాడుతూ ప్రతీ ఆశా కార్యకర్త దగ్గర గర్భ నిర్ధారణ పరీక్ష కిట్లు అందుబాటులో ఉన్నాయని, దాని వలన హై రిస్క్ గర్భిణి స్త్రీల ను తొందరగా గుర్తించి వారికి సరైన వైద్యం అందించవచ్చని తెలిపారు. ప్రతీ గర్భిణి కిల్కారి యాప్ గురించి తెలుసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక అరోగ్య కేంద్రంలో జరిగే అబార్షన్లు, ఐ యు డి, స్టిల్ బర్త్ రికార్డులు సచివాలయం వారీగా ఉంచి ప్రతీ నెల వాటి మీద ప్రత్యేక దృష్టి పెట్టి సమీక్షించాలని ఆయన ఆదేశించారు. గర్భిణీలు, రక్త హీనతతో బాధపడుతున్న అందరికీ అవసరమైన మందులు తప్పని సరిగా అందాలని ఆయన ఆదేశించారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం రోజున గర్భిణీ స్త్రీలు, రక్తపోటు, షుగర్ వ్యాధులతో బాధపడే వారికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల పర్యటన, అంగన్వాడీ కేంద్రాలు పర్యటన తప్పనిసరిగా చేయాలని అన్నారు. మంచానికి పరిమితమైన రోగులను,ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం తీసుకొని డిశ్చార్జ్ అయిన వాళ్ళ అభిప్రాయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షల తీరును సమీక్షించారు. నిరంతరం పరీక్షలు జరుగుతూ ఉండాలని వైద్యాధికారికి, లాబ్ టెక్నీషియన్ కు ఆదేశాలు జారీ చేశారు.

# ఫిష్ ఆంధ్ర .. ఫిట్ ఆంధ్రా యూనిట్లు ప్రారంభం




**పార్వతీపురం,పాలకొండ, (విశాఖ సమాచారమ్):** ఫిష్ ఆంధ్ర .. ఫిట్ ఆంధ్రా కార్యక్రమలో భాగంగా మొబైల్ ఫిష్ వెండింగ్ యూనిట్లను పాలకొండ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి మంగళవారం పాలకొండలో ప్రారంభించారు. మహిళల కేటగిరీలో ఎన్ .కె .రాజపురంకు చెందిన సాలిపు కనక లక్ష్మికి మంజూరైన యూనిట్లను శాసనసభ్యులు ప్రారంభించారు. పాలకొండ నియోజకవర్గంలో త్రీ వీలర్ వాహనాలు ఐదు, ఫోర్ వీలర్ వాహనాలు మూడు మంజూరయ్యాయని తద్వారా లైవ్ చేపలు వాహనాల ద్వారా విక్రయించ వచ్చని ఆమె చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళ కేటగిరిలో 60 శాతం రాయితీపై యూనిట్ పొందవచ్చునని, అర్హులైన లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె చెప్పారు. 75% సబ్సిడీతో ఫిష్ ఆంధ్ర షాపులు కూడా ఏర్పాటు చేసుకోవచ్చని, 10% వాటా జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో డిపాజిట్ చేసి మిగిలిన మొత్తం రుణ సౌకర్యం పొందవచ్చని సూచించారు. పాలకొండ డివిజన్లో ప్రస్తుతం 27 మినీ చేపల విక్రయం షాపులు ఉన్నాయని తెలిపారు. రాయితీపై యూనిట్లను పొందవచ్చని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పాండ్రంకి మురళీకృష్ణ, పాలకొండ మత్స్య అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బాబూ జగ్జీవన్ జయంతి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని బుధ వారం నిర్వహిస్తున్నట్లు ఇన్ ఛార్జ్ జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారిత అధికారి పి. శశి భూషణ్ రావు తెలిపారు. ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధ వారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం, అనంతరం సభ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొంటారని ఆయన వివరించారు.

## ఆరోగ్య శ్రీ హెల్త్ ట్రస్ట్ చే ఆరోగ్య శ్రీ ట్రైనింగ్ మ్యాన్యువల్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డాక్టర్ వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ హెల్త్‌ట్రస్ట్‌చే ప్రత్యేకంగా రుపొందించబడిన ఆరోగ్య శ్రీ ట్రైనింగ్ మాన్యువల్ ను గౌరవ జిల్లా కలెక్టర్ నేటి ఉదయం కలెక్టర్ కార్యలయమునందు ఆవిష్కరించడం జరిగినది.

ఈ మాన్యువల్ నందు, జిల్లాలో వున్న ఆరోగ్య మిత్రాలకు మరియు సచివాలయ ఎఎన్ఎంలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరములను మరియు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ యొక్క విధులు, ఆరోగ్యమిత్ర, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది యొక్క విధులు, సచివాలయము ఆరోగ్యమిత్ర యొక్క విధులు తదితర వివరములను పొందుపరచడం జరిగినది. ఈ బుక్లెట్ లను సచివాలయం ఎఎన్ఎంలకు సంబందిత జిఎస్‌డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ ద్వార మరియు ఆరోగ్యమిత్ర లకు ఆరోగ్యశ్రీ టీం లీడర్స్ ద్వారా అందిస్తామని తెలియపరిచినారు. వివరములను క్షుణ్ణంగా గమనించి ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం పై సరిఅయిన అవగాహన కల్పించాలని సూచించినారు. ఈ కార్యక్రమములో డిఎల్‌డిఓ అధికారిణి పూర్ణిమ, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ కర్త డా. రాజేష్, మరియు ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ శ్రీనుబాబు పాల్గొన్నారు.

# పక్కరాష్ట్రాల ముఖ్యమంత్రులకు జగన్మోహనరెడ్డి ఆదర్శం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని, పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు జగన్ మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి పట్టణ పరిధిలోని 11,472 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు మూడో విడత ఆసరా పథకంలో భాగంగా 10,02,33,421 రూపాయల చెక్కును మంగళవారం అందజేశారు. స్థానిక రావు గోపాల్ రావు కళాక్షేత్రంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి 2019 ఏప్రిల్ 11వ తేదీన మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి అప్పటివరకు డ్వాక్రా మహిళలకు ఉన్న రుణాలను విడతల వారీగా తిరిగి చెల్లించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 6,500 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు అందజేసిందని అమర్నాథ్ పేర్కొన్నారు. జనవరిలో నాలుగో విడత మొత్తాన్ని కూడా డ్వాక్రా మహిళలకు అందజేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు ఏ కష్టము రాకుండా చూసుకుంటూ వస్తున్నారని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం పేదవాడిని ఎప్పుడు పట్టించుకోలేదని, ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదని ఆయన విమర్శించారు. అవినీతి రహితంగా రెండు లక్షల కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను అందజేస్తున్న జగన్మోహన్ రెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలోని పేదవాళ్లను మరింతగా ఆదుకునేందుకు, సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందజేసేందుకు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను నియమించామని వాలంటీర్లు వీరిని కలుపుకొని పథకాలు అందజేయాలని అమర్నాథ్ సూచించారు. ఈనెల 7వ తేదీ నుంచి జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభం కానుందని, రాష్ట్రంలోని ప్రజలు తమ సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి తెలియజేసుకునే అవకాశం ఉంటుందని అమర్నాథ్ చెప్పారు. వినూత్న పథకాలతో ప్రజలకు ఆర్థిక ఆసరా కల్పించడంతోపాటు, సమస్యలను పరిష్కరిస్తున్న జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లి ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ కరోనా కాలంలో కూడా ప్రజలను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వైద్య రంగాన్ని పూర్తి స్థాయిలో బలోపేతం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.

వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో డ్వాక్రా మహిళల రుణ బాధలను తెలుసుకొని, ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించే కార్యక్రమంలో భాగంగానే ఆసరా పథకాన్ని అమలు చేశారని చెప్పారు. ఇప్పటివరకు మూడు విడతల్లో అనకాపల్లి పట్టణ డ్వాక్రా మహిళలకు 28 కోట్ల రూపాయల వరకు రుణమాఫీ చేసి జగన్మోహన్ రెడ్డి మహిళల పక్షపాతి అని నిరూపించుకున్నారని ఆయన చెప్పారు. కాగా అనకాపల్లి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి అమర్నాథ్ ను ప్రతిపక్ష నాయకులు విమర్శించడం అర్థరహితమని అన్నారు. కళ్ళుండి చూడలేని, చెవులుండి వినలేని ప్రతిపక్ష పార్టీ నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దిలీప్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

నగర పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు మాట్లాడుతూ, మంత్రి అమర్నాథ్ పై కొంతమంది చేస్తున్న విమర్శలను తీవ్రంగా తప్పుపట్టారు. అమర్నాథ్ పిలుపు ఒక ప్రభంజనం.. ఆయన కుటుంబం ఈ ప్రాంతానికి ఎంతో మంచి చేసిందని, ఆ కుటుంబానికి ఇక్కడ ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డితో కలిసి పనిచేసిన వారందరికీ కూడా అమర్నాథ్ ప్రత్యేక గుర్తింపు ఇచ్చారని అన్నారు. అమర్నాథ్ చొరవతో అనకాపల్లిలో పలువురు గౌరవప్రదమైన పదవులలో ఉన్నారన్న విషయాన్ని మర్చిపోకూడదని విజ్ఞప్తి చేశారు. అమర్నాథ్ ను విమర్శించే హక్కు, అర్హత ప్రతిపక్షాలకు లేదని, విమర్శించే వారికి తగిన బుద్ధి చెప్తామని జానకిరామరాజు హెచ్చరించారు. జాజుల రమేష్ మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గం నుంచి అమర్నాథ్ ను తిరిగి గెలిపించుకుంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నీలిమ భాస్కర్, మందపాటి సునీత, జాజుల ప్రసన్నలక్ష్మి, జోనల్ కమిషనర్ వెంకటరమణ తదితరులు ప్రసంగించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ రామ్మూర్తి, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, కొణతాల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవాలి.... ఎమ్మెల్యే



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం దళాయిపాలెం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ అధ్యక్షతన జగనన్న సచివాలయం కన్వీనర్ లు, గృహ సారథులు తో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమం ఈనెల 7 వ తేదీ నుండి కార్యాచరణకు అందరం కలిసికట్టుగా నడుద్దాం, ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సమావేశం లో తెలిపారు. రాష్ట్రంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరు, అవి అందుకుంటున్న ప్రజల మనోభావాలు తెలుసుకునే చిన్న ప్రయత్నమే ఇది అని అన్నారు. ముఖ్యంగా గృహ సారథులు చేయాల్సిన పనేమిటంటే మొదట మీ సచివాలయం పరిధిలో ప్రతిరోజు 5 నుండి 10 ఇళ్లను ఎంపిక చేసుకుని ఇంట్లో వాళ్లతో మాట్లాడండి, ఈ నాలుగేళ్లలో జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ఆ కుటుంబానికి అమ్మఒడి, విద్యాదీవెన, ఇలా ఎన్నెన్ని పథకాలు ఎలా వచ్చాయో ఒకసారి గుర్తు చేయండి. ఎన్ని లక్షల రూపాయలు అందాయో లెక్కలతో సహా వివరించండి అని తెలిపారు. అనంతరం మీకిచ్చిన కిట్ లో ఒక పాంప్లెట్ ఉంటుంది. అందులో గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి మధ్య 9 తేడాలు ఉంటాయి. పార్టీలతో సంబంధం లేకుండా జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరించండి. అలాగే జగనన్న పాలనలో ఎంత మేలు జరిగింది? అంతకుముందు చంద్రబాబు హయాంలో అసలేమైనా మేలు జరిగిందా? అని వారి నుంచి అడిగి తెలుసుకోండి. తదుపరి మీ కిట్ లో ప్రజా మద్దతు అనే పుస్తకం ఉంటుంది. అందులో ఐదు ప్రశ్నలు ఉంటాయి. వాటికి ఆ ఇంట్లో కుటుంబ సభ్యులు ఏం సమాధానం ఇచ్చారో అవునంటే అవును, కాదంటే కాదు అని టిక్ పెట్టండి.,అనంతరం మీ కిట్ లో మొబైల్ వెనుక అతికించే ఒక స్టిక్కర్ ఉంటుంది. అలాగే వారి మొబైల్ ఫోన్ నుంచి 82960-82960 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వండి. తదుపరి ఆ కుటుంసభ్యులు ఇష్టపడితే ఆ స్టిక్కర్ ను మొబైల్ వెనుక అతికించండి, లేదంటే లేదు అని తెలిపారు. ఎవరినీ బలవంతం చేయవద్దు అని పేర్కొన్నారు. తదుపరి జగనన్న సంక్షేమ పథకాలకు చెందిన డోర్ స్టిక్కర్ ను, వారికి ఇష్టమైతే తలుపునకు అతికించండి, అనంతరం ఆ స్టిక్కర్ పక్కనే వారిని నిలుచోమని చెప్పి, మీ మొబైల్ లో ఒక ఫొటో తీసుకోండి, దానిని మన పరవాడ మండల %జీజూ% గ్రూప్ వాట్సాప్ లో పెట్టండి అని వివరించారు.దీంతో ఆ ఇంటికి సంబంధించిన వర్క్ పూర్తవుతుంది అని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా మన దేశంలో పేదవాడు అలాగే ఉన్నాడు, ఇలాంటి సమయంలో పేదవారి కోసం పనిచేసే జగనన్న లాంటి వాళ్లు రావాలి పదికాలాలు ఉండాలి అన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామరావు, మండల జేసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు,వై.సి.పి నాయకులు ఇల్లపు ప్రసాద్, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, పరవాడ మండల సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, సచివాలయం కన్వీనర్ లు, గృహ సారథులు, వై.సి.పి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దళాయిపాలెం క్యాంప్ కార్యాలయంలో కార్యకర్త రసాబస**

పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయతీ పరిధి దళాయిపాలెం క్యాంపు కార్యాలయంలో. వైకాపా కన్వీనర్, గృహ సారధులతో మంగళవారం జరిగిన సమావేశంలో వాడచీపురుపల్లి గ్రామానికి చెందిన కార్యకర్త ఎన్టిపిసి ఉద్యోగాల విషయములో ఎమ్మెల్యే అదీప్ రాజు ను నిలదీసి రసాబస చేశాడు. స్థానిక నాయకులు ఇచ్చిన జాబితా ప్రకారం ఉపాధి కల్పించామని, ఇందులో నాకు ఎటువంటి ప్రమేయం లేదని ఎమ్మెల్యే అనటం విడ్డూరం కొంతమంది కార్యకర్తలు అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తుంది.

# కాకినాడ జిల్లాగా ఏర్పడిన సంవత్సర కాలంలో సాధించిన ప్రగతి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** స్పందన సమావేశ మందిరంలో డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో.. జిల్లా అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్ ఇలక్కియ, ట్రైని కలెక్టరు ప్రఖర్ జైన్, అడిషనల్ ఎస్పీ పి. శ్రీనివాసు, ఇతర జిల్లా స్థాయి అధికారులతో కలిసి కేక్ కట్ చేసారు. జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో రెవిన్యూ, పౌరసరఫరాల, హౌసింగ్ ఇతర ప్రాధాన్యత శాఖలకు సంబంధించిన అధికారులతో చక్కని సమన్వయతో మంచి పురోగతి కనబరచడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి భవిష్యత్తులో మరింత ప్రగతిని కనపరిచే విధంగా అధికారులందరూ కృషి చేయాలని ఆమె తెలిపారు. పోలీస్ శాఖకు సంబంధించి చాలా ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులు, వివిధ రక్షణ దళాల అమరవీరుల కుటుంబ సభ్యులకు ఇంటి స్థలం కేటాయింపునకు సంబంధించి గౌరవ జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ చొరవతో అతి తక్కువ సమయంలో పరిష్కరించడం జరిగిందని అదనపు ఎస్పీ పి.శ్రీనివాసు తెలిపారు.జిల్లాలో పోలీసులకు మానవతా దృక్పథంతో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.









# వన్ ధన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**పార్వతీపురం/కురుపాం, (విశాఖ సమాచారమ్):** వన్ ధన్ వికాస్ కేంద్రాలు (వి.డి.వి.కె) ను సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ అన్నారు. కురుపాం మండలం మొండెంఖల్లు, తిత్తిరి, గుజ్జివాయి గ్రామాల్లో వి.డి.వి.కెలను ప్రాజెక్టు అధికారి మంగళ వారం పరిశీలించారు. వి.డి.వి.కెలలో అటవీ ఫలసాయాలను విలువ ఆధారిత జోడించి విక్రయించాలని ఆయన సూచించారు. కొండ చీపుర్లు, వివిధ రకాల పంటలు కేవలం గిరిజన ప్రాంతాల్లో మాత్రమే లభ్యం అవుతాయని ఆయన పేర్కొన్నారు. సహజ సిద్ధంగా పండుతాయని వాటికి విలువ ఆధారిత జోడించడం వల్ల మెరుగైన ఆదాయం లభిస్తుందని ఆయన చెప్పారు. వి.డి.వి.కె సభ్యులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. మార్కెట్ లో ఉత్పత్తులు, ధరలు, డిజైన్లు పరిశీలించి అందుకు అనుగుణంగా ఉత్పాదకాలు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గిరిజన ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ అవసరమగు అన్ని సహాయ సహకారాలు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ ఏపిడి వై. సత్యం నాయుడు, ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488